



## నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

16వ పేజీలో..

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 12, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



# బెట్టింగ్.. భూతం




యువత జీవితాలతో బెట్టింగ్ మాఫియా చెలగాటమాడుతుంది. సరదా మాటన బెట్టింగ్ యాప్ యువకుల జీవితాలను సర్వనాశనం చేస్తుంది..... ఐపీఎల్ క్రికెట్ టోర్నీ ప్రారంభమైతే చాలు బెట్టింగ్ యాప్ నిర్వాహకులకు, మాఫియాకు పట్టపగ్గాలు లేకుండా పోతుంది. పల్లె లేదు...... పట్టణం లేదు..... సందు లేదు.... గొంది లేదు..... ఎక్కడపడితే అక్కడ ఆన్లైన్ మాయలో పడిన యువకులు బెట్టింగ్ యాప్ బారిన పడి లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారు..... బెట్టింగ్ ఒక వైరస్‌లా వ్యాపించి యువకుల జీవితాలను సర్వనాశనం చేస్తుంది.

హుజూర్నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త :



### యువతలో మార్పు ద్వారానే నియంత్రణ సాధ్యం : డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

బెట్టింగ్ యాప్ లపై యువతలో మార్పు తీసుకురావడం ద్వారానే దీనిని నియంత్రించే అవకాశం ఉంటుందని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవల బెట్టింగ్



గతంలో పదిమంది కలిసి ఒక వద్దకు చేరి పేకాట, చిత్తుపత్తు లాంటివి అనేక పందాలు ఆటలు ఆడుతూ డబ్బులు పోగొట్టుకునే విషయం అందరికీ తెలిసిందే...... కానీ సెల్ ప్రళయం వచ్చాక ఎవరు ఏం

2 లో..

- ఐపీఎల్ క్రికెట్ పేరుతో బెట్టింగ్ మాఫియా
- ఆన్లైన్ ఆప్ మాయలో యువత
- కోట్ల రూపాయలు పోగొట్టుకుంటున్న వైనం
- ఇల్లు గుల్ల ...... ఒళ్ళు గుల్ల....
- బెట్టింగ్ తాకిడికి ఆస్తులు అమ్ముకుంటున్న కుటుంబాలు
- మానసిక ఆందోళనలో యువకులు....
- వచ్చేది గోరంత...... పోతున్నది కొండంత
- రింగ్ మాస్టర్ ఆంధ్రావాల
- పోలీసుల కౌన్సిలింగ్ పెరగాలి

# కొనసాగుతున్న.. ఓటర్ నమోదు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణలో జాప్యం జరుగుతుంది. ప్రస్తుతము గ్రామపంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. ముందుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని భావించారు. కానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కానీ కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంలో ఆలస్యం కావడంతో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ఆలస్యం అవుతున్నాయి. జూన్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తర్వాత వరుస ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల

- ఏటా నాలుగు సార్లు ఓటర్ల నమోదు
- ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు
- ఏప్రిల్ ఒకటి నుంచి 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కుకు అర్హులు



2 లో..

# కర్షకులకు తప్పని.. కన్నీళ్లు..

భువనగిరి, ప్రభాతవార్త :

ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అన్నదాతలు పడుతున్న వెతలు అన్ని .. ఇన్ని కావు.. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రధానంగా అడ్డగూడూరు, మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, మోటకొండూరు, ఆలేరు, రాజాపేట, భువనగిరి తదితర మండలాల్లోని వ్యవసాయ రైతాంగం భూగర్భజలాలు అడుగంటి పోవడంతో వందలాది ఎకరాలు బీటలు పారి ఎండిపోయాయి. చేతికి అందివచ్చిన పంటలను

- -పగపడుతున్న అకాల వర్షాలు
- -ఆందోళనలో అన్నదాతలు



2 లో..

## బెట్టింగ్ భూతం..

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నారు.... సెల్ ద్వారా ఏం ఆటలు ఆడుతున్నారు ఏం పోగొట్టుకుంటున్నారో ఏం సాధిస్తున్నారు ఎవరికి తెలియకుండా పరిస్థితి మారిపోయింది...... సెల్ విప్లవం తెచ్చిన మంచి కంటే చెడే ఎక్కువగా కనిపిస్తుంది..... ఆధునిక సమాజంలో మంచి కంటే చెడు నే ఎక్కువగా గ్రహిస్తున్న నేటి యువత తన భవిష్యత్తును తమ చేతులారా చేసుకుంటున్న విషయం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్న ఏమీ చేయలేని పరిస్థితిలో మన వ్యవస్థ రోజు..రోజుకు దిగజారిపోవడం ఆందోళన కలిగిస్తుంది..... ఆన్లైన్ మోసాలతో డిజిటల్ యాప్ లతో జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని నిలువరించేందుకు ఇప్పుడున్న ఉన్న టెక్నాలజీ శక్తి సరిపోవడం లేదనే విషయం సమాజంలో జరుగుతున్న ఆర్థిక నష్టాలకు అద్దంపడుతున్నాయి.... ఐపీఎల్ సీజన్లో క్రికెట్ బెట్టింగులు, ఐపీఎల్ పూర్తయిన తర్వాత పేకాట కు సంబంధించిన యాప్ లు యువకుల జీవితాలను ఆడుకుంటున్నాయి అనడంలో సందేహమే లేదు..... గుడిసెలో ఉన్న యువకుడి నుంచి బంగ్లాల్లో ఉన్న యువకుల వరకు ఇప్పుడు ఇదే యావ అధిక శాతం కొనసాగుతుందనేది వాస్తవం.... బెట్టింగ్ యాప్ ల మాయలో పడి కోట్లాది రూపాయలను పోగొట్టుకుంటున్న విషయాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి..... యువకుల్లో పరిజ్ఞానం ఉన్నా, అవగాహన ఉన్నా అత్యాశ వీరి కొంపముంచుతుంది. పోలీస్ యంత్రాంగం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా, బెట్టింగుల నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తున్నప్పటికీ రోజురోజుకు కొత్త టెక్నాలజీ తో అందిపుచ్చుకున్న పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ యాప్ లు రూపొందిస్తున్నారు. యువకులు మాత్రం ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వాటితో మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాల్సింది మరిచి సరదాలతో అడ్డదారులకు అలవాటు పడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. పది రోజుల క్రితం ప్రారంభమైన ఐపీఎల్ క్రికెట్ టోర్నీ ఈ బెట్టింగ్ యాప్ లకు కేంద్ర బిందువుగా నిలుస్తోంది. ఐపీఎల్ క్రికెట్ ని ఆసరాగా చేసుకుని కొంతమంది యాప్ ల ద్వారా వెబ్సైట్ లింకుల ద్వారా యువకులను బలి తీసుకుంటున్నారు. అత్యాశకు పోయి యువకులు సైతం ఈ బెట్టింగ్ యాప్ లతో తీవ్రంగా నష్టపోతున్నారు. కొంతమంది యువకులు అప్పుల పాలై కుటుంబాలను రోడ్డుపై నిలబెడుతున్న సంఘటనలు కూడా ఉన్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని ఆశపడుతున్న తరుణంలో సెల్ మాయాజాలంలో పడిన యువత తమ భవిష్యత్తును కారుచీకట్లోకి నెట్టి వేసుకుంటున్నారు. హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల ఈ బెట్టింగ్ యాప్ ల జోరు హుషారుగా సాగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ బెట్టింగ్ లతో యువకులు లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నట్లు తెలిసింది. హుజూర్నగర్ పట్టణం, రూరల్ ప్రాంతం, గరిడేపల్లి, నేరేడుచర్ల పట్టణం, రూరల్ ప్రాంతం, పాలకవీడు, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో యువత ఈ బెట్టింగ్ మాఫియా బారినపడి ఆగమవుతున్నారు. ఇటీవల ఈ బెట్టింగ్ తో హుజూర్నగర్ పట్టణంలో ఒకరు, గరిడేపల్లి మండల కేంద్రంలో ఒకరు 20 లక్షల రూపాయలకు పైగా పోగొట్టుకున్నట్టు సమాచారం. వీరేకాక నేరేడుచర్ల, మేళ్లచెరువు, పాలకీడు మండలాల్లో కూడా కొంతమంది యువకులు లక్షల రూపాయల వరకు పోగొట్టుకున్నట్లు తెలిసింది. గరిడేపల్లి లో ఒక యువకుడు బెట్టింగ్ ద్వారా లక్షల రూపాయలు పోగొట్టుకొని అప్పుల పాలు కావడంతో తల్లిదండ్రులు ఉన్న ఇల్లుని అమ్ముకొని ఆ అప్పులు తీర్చినట్లు సమాచారం. నేరేడుచర్ల పట్టణంలో ఈ బెట్టింగ్ బారిన పడిన ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూడా వెలుగు చూడటం గమనార్హం. 500 తో బెట్టింగ్ ప్రారంభమై లక్షల రూపాయలతో ముగుస్తున్నట్లు తెలిసింది. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో బాల్ టు బాల్, ఓవర్ టు ఓవర్, టాస్ గెలుపుపై, 5 ఓవర్లకు కొట్టే స్కోరుపై, వ్యక్తిగత ఆటగాడి స్కోరులపై ఇలా ఒకటేమిటి ఆటలో ఏమి ఉంటే వాటికి బెట్టింగ్ పెట్టే విధంగా యువకులకు ఆసక్తి కలిగే విధంగా రూపొందించడం తో యువకులు ఈ ఉచ్చులో పడుతున్నట్లు సమాచారం. ఈ బెట్టింగ్ లో యువకులకు వచ్చేది గోరంత పోతున్నది కొండంత అన్న చందంగా పరిస్థితి తయారయింది. ఈ ఐపీఎల్ క్రికెట్ సీజన్ వరకు హుజూర్నగర్ నియోజకవర్గంలో సుమారు 10 కోట్ల నుంచి 20 కోట్ల వరకు యువత పోగొట్టుకుంటున్నట్లు ఒక అంచనా ఉంది. ఒక గరిడేపల్లి మండల కేంద్రంలోని ఇటీవల ఐపీఎల్ క్రికెట్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు కోటి రూపాయల వరకు యువత పోగొట్టుకున్నట్లు పేరు చెప్పేందుకు ఇష్టపడిన ఒక యువకుడు సమాచారం అందించారు. దీంతోపాటు మిగిలిన మండలాల్లో కూడా ప్రతిరోజు యువకులు యదేచ్ఛగా బెట్టింగులు పెడుతూ లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారనేది సమాచారం. బెట్టింగ్ బారినపడి అంతా పోగొట్టుకున్న అనంతరం చేతులు కాలాక ఆకులు పట్టుకొని మానసిక ఆందోళనకు గురవుతున్నారు. అయితే ఈ బెట్టింగ్ వ్యవహారాన్ని ఎలా నియంత్రించాలో అధికార వర్గాలకు కూడా అంతుపట్టడం లేదు. యువత బెట్టింగ్ ఉచ్చులో పడకుండా పోలీస్ వర్గాలు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించిన ఫలితం మాత్రం రావడం లేదు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ ఆటపై నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో సాయంత్రం అయిందంటే చాలు ఏ ఇద్దరు యువకులు సెల్ పట్టుకొని ఉంటే వారిని అనుమానించే పరిస్థితి దాపురించింది. కష్టపడి సంపాదించాల్సిన దారిని పక్కకు పెట్టి సులభంగా ఆదాయం సమకూర్చే తప్పుడు మార్గాలను ఎంచుకుంటున్న యువత ను నియంత్రించకుంటే భవిష్యత్తు తరాల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారవుతుందనేది వాస్తవం. కొన్ని యాప్ లను తెలంగాణ ప్రభుత్వం నిషేధించినప్పటికీ కొంతమంది యువకులు తాను ఉండే లొకేషన్ వేరే ప్రాంతంలో ఉన్నట్లుగా తయారుచేసి అట్టి బెట్టింగ్ యాప్ లో భాగస్వాములు అవుతున్నారు అనేది తెలిసింది. ఇక క్రికెట్ బెట్టింగ్ కు సంబంధించి ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది వెబ్సైట్ లింకులను పంపించడం ద్వారా తెలంగాణ ప్రాంతాల యువకులు ఆ లింకుతో బెట్టింగ్ వ్యవహారాన్ని నడుపుతున్నట్లు సమాచారం. ఐపీఎల్ క్రికెట్ టోర్నీ మరో 15 రోజుల వరకు ఉంది. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం ప్రత్యేకమైన నిఘా పెట్టి యువతని బెట్టింగ్ భూతం నుంచి కాపాడాలని, యువతకు కౌన్సిలింగ్ తో పాటు సంబంధిత కుటుంబ సభ్యులకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలని లేని పక్షంలో మరికొంతమంది యువకులు బెట్టింగ్ భూతానికి బలి కావడం అనేది ఖాయంగా కనిపిస్తుంది...

### యువతలో మార్పు ద్వారానే నియంత్రణ సాధ్యం : డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

యాప్లతో విపరీతంగా నష్టపోతున్న యువత తీరుపై ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. యువకులు బెట్టింగులను సరదాగా మొదలుపెట్టి వ్యసనంగా మార్చుకుంటున్నారని తెలిపారు. కేవలం అత్యాశ దురాశతో కొంతమంది యువకులు బెట్టింగ్ లోకి వెళ్లడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. లాభం లేనిదే ఆన్లైన్లో ఎవరు ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయరు అనే విషయాన్ని యువత గమనించాలని కోరారు. ఎవరు ఉచితంగా డబ్బులు పంచి పెట్టరని మోసం చేసే లక్ష్యంతోనే బెట్టింగ్ యాపులను రూపొందించి చివరికి అందరి నెత్తిపై చేతులు పెట్టి మోసం చేసే విషయాన్ని యువకులు అర్థం చేసుకోవాలని కోరారు. 100 తో మొదలయ్యి వ్యసనంగా మారి మీ జీవితాన్ని మీ వెనక ఉన్న కుటుంబాన్ని కమ్మేసి అందరిని ఆర్థికంగా మానసికంగా నష్టపరుస్తుందని విషయాన్ని గుర్తించాలన్నారు. యువకులు, వారి తల్లిదండ్రులు అహోరాత్రులు శ్రమించి కొన్ని ఆనందాలను సంతోషాలను దూరం పెట్టి డబ్బును పోగు చేసిన తర్వాత ఇలాంటి బెట్టింగ్ మహమ్మారి బారిన పడి వ్యక్తిగతంగా కుటుంబ పరంగా నష్టపోవడమే కాక కొన్ని పరిస్థితులను ఎదుర్కోలేక ఏమీ పాలు పోక కొంతమంది యువకులు ప్రాణాల మీదకు కూడా తెచ్చుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రికి రాత్రి వేలు లక్షలు సంపాదించాలని అత్యాశతో ఆన్లైన్లో తప్పుడు ప్రచారాలను పూర్తిగా తెలుసుకోకుండా బెట్టింగ్ లోకి వెళ్లవద్దని అన్నారు. ఈ ఆన్లైన్ బెట్టింగ్ లోకి గ్రాడ్యుయేట్స్, బీటెక్, అంతో కొంత చదువుకున్న వారు, అన్నీ తెలిసిన వారే అధికంగా ఉన్నారని తెలిపారు. అత్యాశతో ఈ మురికి కూపంలోకి క్రూరమైన బెట్టింగ్ సంస్కృతిలోకి వెళ్ళవద్దని ఆయన సూచించారు. ఇటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఇటీవల ప్రజా భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి బుధవారం ఎస్పీ ముందుండి అందరిని కలుపుకుని వారానికి ఒక గ్రామంలో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజాన్ని ప్రస్తుత పట్టిస్తున్న కొన్ని ఆన్లైన్ యాప్ ల సంస్థలపై ప్రజల్లో, యువకుల్లో చైతన్య పరిచే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సాధ్యమైనంతవరకు ఇటువంటి యాప్ లకు దూరంగా ప్రజలను ఉంచేందుకు అనేక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తూ పోలీస్ యంత్రాంగం ప్రయత్నిస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా కళాజాత ద్వారా ప్రత్యక్షంగా, వాల్ పోస్టర్లు, మీడియా, బెట్టింగ్లతో నష్టపోయిన వారి కథనాల ద్వారా ప్రజల్లో ప్రధానంగా యువతలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## కొనసాగుతున్న ఓటర్ల నమోదు

(మొదటి పేజీ తరువాయి..)

మేరకు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. ప్రతి సంవత్సరం నాలుగు దఫాలు ఓటర్ల నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్నారు. మూడు మాసాలకు ఒకసారి ఓటర్ల నమోదు జరుగుతుంది. ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పిస్తున్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చు. గ్రామాల్లో బూతు లెవెల్ అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చు. గ్రామాల్లో బిఎల్వోలు 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఓటు హక్కుకు దరఖాస్తులు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఓటర్ల నమోదు ప్రక్రియ ముమ్మారంగా సాగుతుంది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఆయా గ్రామాల్లో బిఎల్వోలు ఓటర్ల నమోదును పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. చేసుకున్న దరఖాస్తులను గ్రామస్థాయిలోనే విచారణ చేస్తున్నారు. గ్రామంలో ఉంటున్నారా లేదా తదితర అంశాలను తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు కొత్తవారిని ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అర్హత ఉన్న వారందరినీ ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియలో పాల్గొంటున్నారు. ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ మాసాల్లో ఓటు హక్కు పొందేందుకు అవకాశం కల్పించింది. 18 సంవత్సరాలు నిండిన వారు బూత్ స్థాయి అధికారి కి దరఖాస్తులు అందజేయవచ్చు. లేదా ఆన్లైన్ లో కూడా చేసుకోవచ్చు. సవరణలు చిరునామా మార్పులు తొలగింపుకు అవకాశం ఉంది. కొత్త ఓటరుగా నమోదుకు ఫారం6, అభ్యంతరాల తొలగింపుకు ఫారం7, దిద్దుబాట్లు సవరణలు చిరునామా మార్పుకు ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో పట్టణాల్లో ఉన్నవారు గ్రామాలకు తమ ఓటు హక్కును బదిలీ చేసుకునే అవకాశం కూడా కల్పించారు. ఈ సంవత్సరం జనవరిలో ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను ప్రకటించింది. దీని ప్రకారం సూర్యాపేట జిల్లాలో 10,08,511 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. తిరిగి కొత్తగా ఓటర్ల నమోదు కొనసాగుతుండడంతో ఓటర్ల సంఖ్య పెరగనుంది. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 23 మండలాలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు 31 మండలాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు 17 మండలాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. మండల స్థాయిలో రెవెన్యూ అధికారులు, జిల్లాస్థాయిలో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు ఓటర్ల నమోదుకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేసేలా చూడాలని బిఎల్ఓ లకు సూచిస్తున్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పిస్తున్నందున ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఓటర్ల సంఖ్య మరింత పెరగనుంది. మహిళా ఓటర్లు అధికం కానున్నారు.

## కదలని తూకాలు ... కర్షకులకు తప్పని కన్నీళ్ళు

(మొదటి పేజీ తరువాయి..)

కాపాడుకోవడానికి కంటి మీద కునుకుపాటు లేకుండా కాపాడుకున్న పంటలను అమ్ముకోవడానికి కళ్ళాల్లో ధాన్యం పోసి తూకాల కోసం నిరీక్షణలు చేయాల్సిన దుస్థితి దాపురించింది. కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న అధికారులు తూకాలను వేసి ఏ మిల్లులకు ధాన్యం పంపాలని స్పష్టత ఇవ్వకపోతుండడంతో క్షేత్రస్థాయిలో కొంత గందరగోళం చోటుచేసుకుంటుంది.

ఒకవైపు తూకాలకు నోచుకోక, మరోవైపు వారం రోజుల పాటు కళ్ళాల్లో ఎండపోస్తున్న ధాన్యపు రాశులపై వరుణదేవుడు పగపడుతూ అకాల వర్షాలను కురిపిస్తున్నాడు. గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వడ్ల రాశులు తడిసి ముద్ద అయ్యాయి. గుండాల మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వడ్ల రాశులు నీటి ప్రవాహనికి కొట్టుకుపోయాయి.

వాస్తవంగా జిల్లా కలెక్టర్ ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని సకాలంలో తూకాలు చేసి మిల్లులకు ఎగుమతి చేయాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్లు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన క్షేత్రస్థాయిలో మాత్రం కేంద్రాల నిర్వహకులు కనీసం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించని తీరుపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్రాలు ప్రారంభించి చేతులు దులుపుకుంటున్నారే తప్ప సమన్వయంతో కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకాలు వేయడానికి ముందుకు రాకపోతుండడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.

వాస్తవంగా ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి జిల్లా పరిధిలో 91 ఐకేపీ 216 పీఏసీఎస్, 16 ఎఫ్‌పీవో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా ప్రతిపాదనలను సిద్ధం చేశారు. శుక్రవారం నాటికి 92 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ప్రారంభించారు.

శుక్రవారం సాయంత్రానికి జిల్లా వ్యాప్తంగా కేవలం 242 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే తూకం వేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

వాస్తవంగా జిల్లాలో 4లక్షల పైచిలుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరుతుందని అధికారులు అంచనా వేసిన క్షేత్రస్థాయిలో మాత్రం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకాలు వేయడంలో తీవ్ర జాప్యం నెలకొంటుంది. 2016 కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏ ఒక్క కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల ధాన్యం తూకం వేయకపోవడం గమనార్హం.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అకాల వర్షాలతో ఆగం ఆగం అవుతున్న అన్నదాతలను ఆదుకోవడానికి క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అందుబాటులో ఉండి ఏ మేరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకాలు వేసి ఎలా మిల్లులకు ఎగుమతి చేస్తారో వేచి చూడాల్సిందే.

## రైతాంగ సమస్యల పరిష్కారానికి పోరాటం

**హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త**




భారతదేశంలో స్వాతం త్ర్యానికి పూర్వమే ఏర్పాటు చేయబోయిన ఆలిండియా కిసాన్ సభ రైతాంగ సమస్యల పరిష్కారానికి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసిందని ఆలిండియా కిసాన్ సభ (ఏఐకెఎస్) జాతీయ కార్యవర్గ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం సిపిఐ కార్యాలయం ఎదుట ఆలిండియా కిసా న్ సభ 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ ఎన్‌జి.రంగా, స్వామి సహజానంద్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబ డిన ఆలిండియా కిసాన్ సభ అనేక రాష్ట్రాల్లో రైతాంగ పోరాటాలు చేస్తూ రైతు సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతులకు పండించిన పంటకు మద్దతు ధరతోపాటు ఉచితంగా విత్తనాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో రైతులకు పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ అమలు చేయాలన్నారు. అఖిల భారత కి సాన్ 30వ జాతీయ మహాసభలు ఈనెల 15నుంచి 17 వరకు తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నంలో జరుగుతున్నాయని రైతులు, వ్యవసాయ కూలీలు ఈ సభ ్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచా ్చరు. ఈ కార్య క్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,నాయకులు జక్కుల రమేష్,మామిడి నర్స య్య ,జక్కుల శ్రీనివాస్,జక్కుల రమణ,నాగరాజు,రణబోతు వెంకటరెడ్డి,గూడెపు మంగయ్య పాల్గొన్నారు.

## సమాజానికి సంస్కారం నేర్పిన జ్యోతిబాపూలే

**హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్11,ప్రభాతవార్త:**



నిమ్నవర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్య అవసరమని గుర్తించిన బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే అని యంపిడిఓ లావణ్య అన్నారు.శుక్రవారం ఎంపిపి కార్యాలయంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల ఎదుగుదలకు విద్య సరైన ఆయుధమని భావించి పాఠశాలలు నెలకొల్పారని, స్త్రీ విద్యను ప్రోత్సహించారని యంపిడిఓ చెప్పారు.కార్యక్రమం లో సూపరింటెండెంట్ జె శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ కెవి దుర్గాప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ శౌరిరెడ్డి,బి యాదయ్య,టైపిస్ట్ నాగఆంజనేయులు,టిఏ అరుణ,కార్యదర్శి సైదులు,కంప్యూటర్ ఆపరేటర్ సాయిలక్ష్మి,జ్యోతి,జోష్,సునీత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



**హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్11,ప్రభాతవార్త:**

క్రీడల తో స్నేహభావన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బూరుగడ్డ మాజీసర్పంచ్,హుజూర్‌నగర్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ ధేశ్ముఖ్ అన్నారు. శ్రీ ఆదివరహా లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి కళ్యాణమహోత్సవం సందర్భంగా వేణుగోపాలయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ క్రికెట్ పోటీల ను శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో గూడెపు వెంకటనారాయణ,అమరబోయిన శివలింగం,గడ్డం నరసింహారావు,శీలం నరేష్,ఉడతల సతీష్, గూడెపు నరేష్,చింతలచెరువు గోపి,చల్లగుండ నవీను,గణేషు, తాళ్ల శంకర్,బూరుగడ్డ-మాచవరం గ్రామయువకులు పాల్గొన్నారు.

## కన్న కూతరు ని హత్య చేసిన తల్లికి ఉరి

**మోతె.... ఏప్రిల్ 11 ప్రభాతవార్త..**

మండలం లోని బుర్కచర్ల ఆవాస గ్రామమైన మేకపాటి తండాకు చెందిన బానోత్ భారతి ఏలియాస్ లాస్య ఏలియాస్ బుజ్జి పై నేరనిరూపణ కావడంతో శుక్రవారం సూర్యాపేట మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్. ఎం. శ్యామ్ శ్రీ నిందుతురాలిని దోషి గా నిర్ధారస్తూ ఉరి శిక్ష విధించారు. మేకలపాటి తండాకు చెందిన బానోత్ కృష్ణ తో భారతి కి పెళ్లి జరిగింది. కొంత కాలం మంచిగా యున్నారు, వారికి ఒక్క పాప కలిగింది. ఆమె మానసిక పరిస్థితి బాగోలేక పూజలు చేస్తుండేది. ఒక వ్యక్తి ఆమెకు సర్ప దొషం ఉన్నది, అని చెప్పాగా పూజలు చేస్తుండేది, 15.04. 2021న, కృష్ణ ఏపూర్ గ్రామానికి వెళ్లగా భారతి, పాప ఇద్దరే ఇంట్లిలో ఉన్నారు. కృష్ణ భావమరిది కృష్ణ కు ఫోన్ చెసి పాప ను భారతి కత్తి తో గొంతు కోసి చంపింది అని చెప్పగా వెంటనే ఇంటికి వచ్చి చూడగా పాప శవం గా కనిపించడం తో కృష్ణ మోతె పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా భారతి పై హత్య నేరం క్రింద కేసు నమోదు చేసుకొని, నిందుతురాలి పై అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. ఆంజనేయులు అభియోగ పత్రం దాఖలు చేశారు, సూర్యాపేట మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్. ఎం. శ్యామ్ శ్రీ, 5,000 రూపాయల జరిమానా, ముద్దాయి చనిపోయే వరకు ఉరి తీయాలని తీర్పులో పేర్కొన్నారు. కాగా ఇదివరకు గుప్త నిధుల కొరకు కట్టుకొన్న భర్తనే, చంపుటకు ప్రయత్నం చేసింది అని ఆమె పై సూర్యాపేట అసిస్టెంట్ సెషన్ న్యాయమూర్తి కోర్టులో కేసు నడవగా అందులో కూడా దొషిగా నిర్ధారిస్తూ ఒక సంవసరం జైలు శిక్ష పడింది. ప్రసిక్యూషన్ తరుపున పి. పి. సవేందర్ కుమార్ వాదించారు. ప్రసిక్యూషన్ కు సహాయకులు గా లైసన్ ఆఫీసర్ జి. శ్రీకాంత్,పి సి. నాగరాజు పనిచేసారు.

## అంతరాష్ట్ర గంజాయి ముఠా సభ్యులు అరెస్ట్
## నాలుగు లీటర్ల హషిస్ ఆయిల్ స్వాధీనం

**భువనగిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**

జిల్లాలో అంతరాష్ట్ర గంజాయి ముఠా సభ్యులను భువనగిరి రూరల్ పోలీసులు ,మల్కాజిగిరి ఎస్ ఓ టి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారి నుంచి 80 లక్షల విలువ చేసే హషి ష్ అయిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు ఎస్ఓటి మల్కాజ్గిరి జోన్ డిసిపి రమణారెడ్డి ,భువనగిరి డిసిపి ఆకాంక్ష యాదవ్ లు తెలిపారు. ఒక్క లీటర్ హశిష్ ఆయిల్ తయారు చేయాలంటే 40 కిలోల గంజాయిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. నిందితులైన పెట్ట శేఖర్, అనిమి రెడ్డిలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గబ్బాడ గ్రామం ,నర్సీపట్నం మండలం ,అనకాపల్లి జిల్లా చెందిన చెందిన వారని, వారి నుంచి రెండు సెల్ ఫోన్లు ,నాలుగు లీటర్ల హషి స్ ఆయిల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింద న్నారు. గంజాయి స్మగ్లర్లు రైలులో భువనగిరి జిల్లా కేంద్రం చేరుకొని ఇక్కడ నుంచి గుట్టు చప్పుడు కాకుండా హైదరాబాదుకు చేరవేసేందుకు ప్రయత్నిస్తుండగా బోనగిరి మండలంలోని అనంతారం శివారులో పక్కా సమాచారంతో పట్టుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. గంజాయి రవాణా చేస్తే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షి ంచకుండా పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని సిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఎం నరసింహా రెడ్డి, డి . చంద్ర శేఖర్ రెడ్డి, పి వాసుదేవ్ , సంతోష్ కుమారి తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు గడ్డి దగ్ధం

**హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్11, ప్రభాతవార్త:**

ట్రాక్టర్ లో వరిగడ్డి తరలిస్తుండగా షార్ట్ సర్క్యూట్ తో గడి దగ్ధం అయిన ఘటన మండలంలో ని వేపలసింగారం లో శుక్రవారం చోటుచేసుకుంది. కలకండ జయరాజు తనపొలం నుంచి గడ్డి లోడ్ చేసుకుని గ్రామంలోకి వచ్చి పశువుల ధవఖానా దగ్గర నిలిపి బోజనానికి వెళ్లారు.అదే దారిలో వస్తున్న గ్రామానికే చెందిన మరో ట్రాక్టర్ వస్తుండగా పశువుల ఆసుపత్రి వద్ద విద్యుత్తు తీగలు తగిలి నిప్పురవ్వలు ట్రాక్టర్ లోని గడ్డిపై పడి నిప్పు అంటుకుంది. ఆవిషయాన్ని గమనించకుండా కొంత దూరం వెళ్ళిన తరువాత వెలుతున్న ట్రాక్టర్ నుంచి నిప్పురవ్వలు ప్రక్కన ఆగిఉన్న ట్రాక్టర్ పై పడి మంటలు చెలరేగాయి.మంటలను గమనించిన స్థానికులు కేకలు వేసి ట్రాక్టర్ ను ఆపారు. మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తూనే హుజూర్‌నగర్ అగ్నిమాపక కేంద్రానికి,మైహోం సిమెంట్ ఫ్యాక్టరీ లోని ఫైర్‌ఇంజన్ కు సమాచారం అందించారు. సకాలంలో అగ్నిమాపక వాహనాలు చేరుకుని మంటలను ఆదుపులోకి తీసుకొచ్చాయి.కాగా గడ్డి ,తాళ్ళు పూర్తిగా కాలిపోయాని...ట్రాక్టర్ ట్రక్కులు పాక్షికంగా దగ్ధం అయ్యాయని బాధితులు తెలిపారు.సుమారు రూ 75 వేలు నుంచి లక్షవరకు ఆస్థినష్టం వాటిల్లినట్లు బాదిత రైతులు తెలిపారు. గ్రామస్తులు సకాలంలో స్పందించి ఘటనా స్థలానికి చేరుకుని మంటలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టి అగ్నిప్రమాదం వల్ల భారీనష్టం జరగకుండా కాపాడారని గ్రామస్తులు తెలిపారు.

## పోషకాహార వంటకంపై ప్రదర్శన

**మునగాల ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

పోషకాహార వంటకంపై అంగన్వాడి 4 ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ జి .సంధ్యారాణి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన పోషక విలువలు వాడకంపై వివరించినట్లు తెలిపారు. అంగన్వాడి ఆధ్వర్యంలో 1000 రోజులపాటు తల్లి బిడ్డ తీసుకునే విటమిన్స్ తో కూడిన పోషక విలువలు



కలిగిన ఆహారాన్ని ఏ విధంగా తీసుకోవాలని గర్భిణీలకు బాలింతలకు వివరించారు. చిరుధాన్యాలు ఎ మోతాదు లో తీసుకోవాలనేది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ కె .అనిత ఆయా ఎస్ కె. రేష్మ గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కుటుంబకలహాలతో భార్యభర్తలు ఆత్మహత్య
## అనాధలైన వారి పిల్లలు





**రామన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

మండలంలో నిదాని పెల్లి గ్రామానికి చెందిన బొబ్బిలి మల్లయ్య కూతురు కావ్య కుటుంబ కలహాల కారణంగా గురువారం ఆత్మహత్య చేసుకోగా సమాచారం తెలుసుకున్న భర్త ఆంజనేయులు అదే రోజు గడ్డి మందు సేవించి ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించిగ చికిత్స పొందుతూ ఆంజనేయులు శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఇరువురు భార్యాభర్తలు మృతి చెందడంతో వారి పిల్లలు దిక్కుతోచని పరిస్థితిలో అనాధలుగా మిగిలినట్లు స్థానికులు తెలిపారు .

## రేపాలలో విద్యుత్ అంతరాయం

**మునగాల ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రేపాల సబ్ స్టేషన్ లో రేపాల ఏజీయల్ ఫీడర్ మీద విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుతంత్రయం కలగనున్నట్లు ఏఈ వికాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రేపాల సబ్స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు సీతానగరం సీతానగరం తండా గ్రామాలకు వ్యవసాయానికి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

**మునగాల ఏప్రిల్ 11 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శనివారంప్రారంభిన్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి తెలిపారు. ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోటి 50 లక్షల తో అధునాతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య భవనం లో రోగులకు ఇకపై మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు పలు శాఖ అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**కోదాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు చెందిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఆటోను పట్టుబడి చేసి నాలుగు క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. ఎస్సై అనిల్ రెడ్డి ి వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం కూచిపూడి గ్రామ శివారులో రూరల్ పోలీసులు, పౌరసరపరశాఖ అధికారులు రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న ఆటోను పట్టుబడి చేసినట్లు తెలిపారు. తమరబండపాలెం కు చెందిన సికిందర్ బిఖ్యా తండా గ్రామంలో రేషన్ కార్డుల లబ్ధిదారుల నుండి తక్కువ రేటుకు కొనుగోలు చేసి ఆంధ్ర ప్రాంతానికి చెందిన భరత్ కుమార్‌కు విక్రయించేందుకు ఆటోలో తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. సికిందర్ పై గతంలో కోదాడ పట్టణ , రూరల్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు. సికిందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గుండెపోటుతో ఉపాధి కూలీ బీరయ్య మృతి

**రాజాపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త**

పాముకుంట గ్రామానికి చెందిన ఉపాధి కూలీ గుంటి బీరయ్య (62) శుక్రవారం ఉపాధి కూలీ పని చేస్తుండగా హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. ఎంపీడీవో నాగవేణి ఉపాధి హామీ ఏపీఎం కర్ణాకర్ ఇతరులు సంఘటన స్థలాలకు వెళ్లి వివరాలు సేకరించారు. జిల్లా అధికారులకు వివరాలు అందజేశారు.

# పదివేల రూపాయలు పింఛన్ ఇవ్వాలి

*నడిగూడెం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*
ఆల్ ఇండియా కిసాన్ సభ (తి.రీళీ) 89వ ఆవిర్భావ దినోత్సవం నడిగూడెం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బీరవెల్లి సీతారాం రెడ్డి జండా ఆవిష్కరణ చేశారు అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నతనం నుండి 58 సంవత్సరాల వరకు మేడి పట్టుకొని రైతు రెక్కలు ముక్కలు చేసుకొని చెమటూర్చి తన రక్తంతో విత్తనాలను చల్లి తన చెమట చుక్కలతో ఈ దేశానికి అన్నం పెడుతున్న రైతుకి వృద్ధాప్య సమయంలో అన్నమే కరువవుతుంది అందుకొరకు ప్రతి రైతు బిడ్డకి నెలకి పదివేల రూపాయలు పించని ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ని డిమాండ్ చేశారు. ఏఐకేఎస్ 1936 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని లక్నోలో ఆవిర్భవించిందని ఆనాడు బ్రిటి సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా రైతుల తరఫున ఎన్నో ఉద్యమాలు చేసిందని కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కి తీసుకునే వరకు వీరోచిత పోరాటం చేసిందని ఈ పోరాటంలో 750 మంది రైతులు అమరులయ్యారని అయినా వెనుకడుగు వేయకుండా మోడీ ప్రభుత్వం మెడలు వంచి చట్టాలను ఆపడంలో ఆల్ ఇండియా కిసాన్ సభ కీలక పాత్ర పోషించిందని బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. అదేవిధంగా



తెలంగాణ సాయుధ పోరాటంలో బాంచన్ అన్న రైతుతో బంధువుకు పట్టించి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పెట్టుబడిదారు వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో ముందు భాగాన రైతు సంఘం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సింగిల్ విండో డైరెక్టర్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి,అ్ననతుల కృష్ణయ్య , మామిడి వీరబాబు, రెంటాల శ్రీను, కాసా వెంకన్న, గద్దల అంజయ్య, లింగయ్య, వెంకయ్య, వెంకన్న నర్సు, పుల్లయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ రెడ్డి

*కోదాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*
కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట్ల లక్ష్మీ ్మనారాయణ రెడ్డి శుక్రవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షుడు తో పాటు కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడిగా ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఎండి నయీమ్, లైబ్రరీ సెక్రటరీ, షేక్ కరీముల్లా, ట్రెజరర్ కోదూరి వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ బండారు రమేష్ బాబు,



మహిళా ప్రతినిధిగా ధనలక్ష్మి ్మ, కార్యవర్గ సభ్యులుగా ఎన్ కృష్ణమూర్తి, వెంకటాచలం, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, నవీన్ కుమార్, కే మురళి లు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కేఎల్ఎన్ ప్రసాద్, మాజీ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, సుధాకర్ రెడ్డి, నాలం రాజన్న, కందుల కోటేశ్వరరావు, షేక్ బషీర్, వంటి పులి వెంకటేష్, గట్ల నరసింహారావు, రామిరెడ్డి,గాలి శ్రీనివాస్ నాయుడు, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి రూ. లక్ష విరాళం

*నడిగూడెం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*
నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిసిపి కొల్లు సురేష్ కుమార్ తాను చదువుకున్న పాఠశాలను శుక్రవారం సందర్శించి పాఠశాలలోని విద్యార్థులను కలిసి మౌలిక వసతులు చదువు ఎలా ఉంది అని తెలుసుకొని వారికి ఏ అవసరత ఉన్నది అని అడిగి తెలుసుకున్నారు. తానుచదువుకున్న పాఠశాల మంచి పరిశుభ్ర వాతావరణంలో ఉండాలని తెలియజేసి పాఠశాలకు లక్ష రూపాయలు విలువ చేసే కలర్ పెయింట్స్ ను పాఠశాలకు బహుకరించారు.డీసీపీ మాట్లాడుతూ నేను ఈ స్థాయిలో ఉన్న అంటే



పట్టుదల, చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధించవచ్చు అసాధ్యమైనది ఏదీ లేదు అందుకు తానే ఉదాహరణ అన్నారు.కష్టపడి నిజాయితీగా చదివి ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఏదైనా సాధించవచ్చు" అని విద్యార్థులకు తెలియజేశారు. శాలువా పూలమాలతో సురేష్ కుమార్ ను పాఠశాల బృందం సత్కరించారు. తాను ఈ స్థాయిలో ఉన్నందున పాఠశాలకు ఒక లక్ష విలువచేసే కలర్ పెయింట్స్ ఇప్పించ గలిగాను అని అన్నారు. గ్రామంలోని పౌరులు ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి పాఠశాలను పట్టించుకోవాలని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు జి .పద్మావతి మాట్లాడుతూ పాఠశాలకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. శ్రీనివాస రావు, ఉమా మహేశ్వర్ రావు, కే. శ్రీనివాసరావు, కొల్లు సీతారామయ్య, వెంకటరమణ,సైదులు, శ్రీహరి, సరళ, యాదగిరి,వీరస్వామి, స్వరూప,సి ఆర్ పి నందిగామ రామారావు, షేక్ రఫీక్, జ్యోతి, నరసయ్య ,వెంకమ్మ పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు.

*కోదాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*



అయ్యప్ప స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా శ్రీ మణికంఠ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు ,అన్నదాన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ అన్నదానాలు పుణ్యకార్యాలని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆకలి తీర్చడం ఎంతో సంతృప్తిని కలిగిస్తుంది అన్నారు. అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ మణికంఠ భక్త బృందం చేస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బతినేని హనుమంతరావు, దేవాలయ కార్యదర్శి చల్లా రామ్మూర్తి, ఉపాధ్యక్షులు బోలిశెట్టి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి సురభి నరసయ్య, మణికంఠ భక్త బృందం సభ్యులు రావెళ్ల కృష్ణారావు చౌదరి, తూముల శివప్రసాద్ గురుస్వామి, ఈదులాపురం శ్రీను గురు స్వామి, తమ్మన వెంకట నాగ అవతారం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గజ్జి సోమేశ్వరరావు, ఒరుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు గిట్టుబాటు ధరను కల్పించాలి.

*కోదాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*
రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం 89 వ ఆవిర్భ దినోత్సవ సందర్భంగా శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన రైతు సంఘం జండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐకేఎస్ 1936 సంవత్సరంలో ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో ఆవిర్భవించి ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా రైతుల తరపున ఎన్నో ఉద్యమాలు చేసిందని, కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు చుట్టాలను వెనక్కి తీసుకునే వరకు వీరోచిత పోరాటాలు చేసిందన్నారు .ఈ పోరాటంలో 750 మంది రైతులు అమరులయ్యారని అయినా వెనుకడుగు వేయకుండా మోడీ ప్రభుత్వం మెడలు వంచి చట్టాలను ఆపడంలో ఆల్ ఇండియా కిసాన్ సభ కీలక పాత్ర పోషించిందన్నారు.

అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో ముందు భాగాన రైతు సంఘం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, కొండయ్య, శేషయ్య ,సైదులు, ప్రసాదు, వెంకన్న, చారి తదితరులు పాల్గొన్నారు.




## బోనస్ ను ఉపయోగించుకోవాలి

*నడిగూడెం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*



రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన పడొద్దని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్ అన్నారు.శుక్రవారం మండలంలోని కాగిత రామచంద్రాపురం పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అనంతరం మాట్లాడాతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి, ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర తో పాటు, కింటాకు 500 రూపాయల బోనస్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరిత,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, పిఎసిహెచ్ చైర్మన్ గోసుల రాజేష్, మాజీ సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,రామిని విజయవర్ధన్ రెడ్డి,దున్నా శ్రీనివాస్,బంధారాపు మల్లికార్జున్, పాతకోట్ల నాగేశ్వరరావు, విశ్వనాధ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు, సీఈవో, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



*నడిగూడెం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:*
భరతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీన ల ఆశాజ్యోతి విద్య నేర్పించిన మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని నడిగూడెం మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ బీసీ ఎస్టీ ఆధ్వర్యంలో నిర్వహించగా పలువురు నాయకులు జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎం ఎస్ పి పార్టీ మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోసయ్య మాదిగ అధ్యక్షత వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు నడిగూడెం మండలం ఎస్సై అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ జ్యోతిబాపూలే ఆశయాలను సాధించాలన్నారు.బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాతంగి ఏసుబాబు ఎం ఈ ఎఫ్ జాతీయ అధ్యక్షులు కత్తి వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మలుగూరు సైదులు ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ నవీన్ కుమార్ పాతకోట్ల శ్రీను రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు పండిట్ క్రాంతికుమార్ ,శివ ,ప్రమోద్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

*గుండాల ,ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*

తీవ్ర బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆకునూరు యాదగిరి కుటుంబాన్ని శుక్రవారం మండలంలోని మాసాన్ పల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్ పరామర్శించారు .ఈ సందర్భంగా ఆయన ఆకునూరి యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరులో ... గుండాల మండలాన్ని జనగామ జిల్లా నుంచి తిరిగి యాదాద్రి జిల్లాలో విలీనం చేయాలని సాగిన ప్రజా ఉద్యమాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఆకునూరి యాదగిరి చురుకైన పాత్ర పోషించారని మాజీ ఎమ్మెల్యే ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో



నాయకులు మందడి రామకృష్ణారెడ్డి ఎండి. ఖలీల్, బబ్బూరి సుధాకర్ ,మద్దుల బాల్ రెడ్డి, మాదర బోయిన శ్రీనివాస్, ,గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్ ,వెంకట్ రెడ్డి ,అట్లా రంజిత్ రెడ్డి ,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆశయాలకు పునరంకితం కావాలి

*బీబీనగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త*



:బిజెపి ఆశయాలకు ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి లు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని గూడూరు, అన్నం పట్ల, గొల్లగూడెం, మగ్దుంపల్లి గ్రామాల్లో శుక్రవారం బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతానికి బిజెపి నాయకత్వం కృషి చేస్తుందన్నారు నాలుగున్నర దశాబ్దాలకు జన సంఘ్ నుంచి ప్రారంభమై అనేక ఆటుపోట్లు తట్టుకొని నిలబడి ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలని సంపాదించుకున్న ఏకైక పార్టీ బిజెపి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కన్వీనర్ సర్వే శ్రీనివాస్ గౌడ్, మండల ఇన్చార్జ్ నోముల గణేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, మాజీ అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శులు కాసుల శ్రీకాంత్ గౌడ్, ముస్కే సుధాకర్ రెడ్డి, కడెం పాండురంగం, బిజెపి సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, బిజెపి మండల యువ మోర్చా అధ్యక్షుడు కసగోని వంశీ గౌడ్, నాయకులు భాష బోయిన ప్రవీణ్, తుపాకి జహంగీర్, శ్రీపతి శంకర్ గోరుకంటి వినోద్ కుమార్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పసలాది రామచందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

*బీబీనగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త*



:మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకులు పొట్టల శ్యామ్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, సోమ గోపాల్, మహేష్ గౌడ్, రాముల నాయక్, వెంకయ్య, దేవేందర్, చంద్రయ్య, సామల ప్రవీణ్ రెడ్డి, పల్ల భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బంధం వాసుదేవరెడ్డి, ఎండి అప్రోజ్, తోట మహేష్, వినోద్ నాయక్, బాలు, రామ తదితరులు పాల్గొన్నారు. బండారు ఆగమయ్య గౌడ్, ఈ సారపు అచ్చయ్య గౌడ్, మల్లగారి శ్రీనివాసు గుప్తా, మన్నే బాలరాజు, వంగరి పరంకుశం, బుర్రి బాలచందర్ గౌడ్, ఎర్రబోతు శ్రీనివాస్, చెరుకు బాలరాజు గౌడ్, దేవరకొండ శ్రీనివాస్, జక్కి నగేష్, బొమ్మ గాని రాములు గౌడ్, ఎండి అక్బర్, అమృతం శివకుమార్, పంజాల బాలరాజ్ గౌడ్, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పర్వతం శివలింగం, తాళ్ల శ్రీనివాస్, బుయ్యకిషోర్, సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్, పసులాది రామచందర్, శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*మోత్కూర్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలోని దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికి, నేటికీ కాంటాలు వేయకపోవడంతో రైతులు దాన్యం పోయడానికి స్థలం, దాన్యం తడవకుండా కప్పడానికి టార్పర్లు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అరుకాలం కష్టపడి, పెట్టుబడులు పెట్టి పండించిన పంట అకాల వర్షంతో, పొలాలలో పంట నెలకోరిగి, కల్లాలలో దాన్యం తడచి కొట్టుకపోయి నష్టం జరిగిందని, మామిడి తోటల్లో కాయలు రాలి రైతులు నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో, క్షేత్రస్థాయిలో సర్వే చేయించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. దాన్యం కొనుగోళ్ల వేగవంతం చేసి, తడచిన దాన్యాన్ని కూడ గ్రేడ్



వన్ గా పరిగణించి మద్దతు ధరకు కొనుగోలు చెయ్యాలని, గన్ని బ్యాగులు, టార్పర్లు రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు. మిల్లుల వేధింపులు తరుగు పేరుతో కోతలు లేకుండా !! చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు సాయిలు, కురిమేటి సోమయ్య, సాంబయ్య, చల్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

*బీబీనగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*



మండలంలోని పల్లెగూడెం గ్రామానికి చెందిన అప్పారెడ్డి యాదిరెడ్డి 30000, అప్పారెడ్డి విఘ్నేశ్వర్ రెడ్డి 50,000, అప్పారెడ్డి అనసూయ 60000 మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అప్పారెడ్డి బలరాం రెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు అప్పారెడ్డి కొండల్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలి

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త*



భువనగిరి మండలం తుక్కపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులకు ఏ సమస్య ఉన్న తమ ద్రుష్టికి తీసుకురావాలని తెలిపారు.దేశంలో ఎక్కడ లేని విదంగా మన రాష్ట్రంలో వరి పంట ఎక్కువ దిగుబడి అవుతుందని,2లక్షల రూపాయల రుణమాఫీ చేసీ రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని అన్నారు.గత ప్రభుత్వం వరి వేస్తే ఉరే అని అన్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతు వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు సన్నబియ్యాన్ని అందిస్తుందని, ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అదే విదంగా సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చిన ఘనత ప్రభు కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నా

## కాంగ్రెస్ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు

*మోత్కూర్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

సాధ్యం కాని హామీలను ప్రజలకిచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యేసంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మోత్కూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు చాడ మంజుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారంమోత్కూర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఎన్నో ఉచిత హామీలు ఇచ్చి అధికారులకు వచ్చిన తర్వాత హామీలను మరిచి తమ తప్పులన్నీ బిజెపి పార్టీకి నెట్టుతుందని ఆయన విమర్శించారు. సన్న బియ్యం పథకంలో కేంద్ర ప్రభుత్వం 37.50 పైసలు చెల్లిస్తే మేమే ఇస్తున్నామని ప్రచారం చేస్తుందని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు అండగా ఉందని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణాలు, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, ఉపాధి హామీ, పట్టణ అభివృద్ధి, ఆయుష్మాన్ భారత్, ఉచిత గ్యాస్ సిలిండర్, ఈ పథకాలు అన్ని ఇస్తుంది కేంద్ర ప్రభుత్వమే అని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా 14 నుండి 25 వరకు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపరచి పూలదండలు వేసి నివాళులర్పించాలని పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అసెంబ్లీ కన్వీనర్ కాప రవికుమార్, మోత్కూర్ ఇంచార్జ్ కురాకుల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాసు, సోమయ్య పోచం కందుకూరి ప్రకాష్ చేకూరి మల్లేశం ఎడ్ల రాము తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా పూలే జయంతి వేడుకలు

*రామన్నపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త మహాత్మ పూలే జయంతి వేడుకలను మండలంలోని యుపిఎస్ పల్లివాడ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాచకొండ సుధా రాణి మాట్లాడుతూ పూలే అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఘాజీ రావు ,పాల్వంచ హరి కిషన్, రఘురాం రెడ్డి, జయశ్రీ, నిర్మలాదేవి, కృష్ణయ్య, బొడ్డు భూపాల్, లలిత పాల్గొన్నారు



# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కొండమల్లేపల్లి,11ఏప్రిల్,ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెండ్లిపాకల గ్రామపంచాయతీ బాబ్లతండాలో పిఏసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తోందని, ఈ అవకాశానిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు కొనుగోలు చేసేలా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. రైతులకు వ్యయ భారం తగ్గించేందుకే ప్రభుత్వం గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యంవిక్రయించాలని, దళారులను



నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఏగ్రేడ్ ధర రూ.2320,బి గ్రేడ్‌ధర రూ. 2300 ఇస్తుందన్నారు. మిల్లర్లు రైతులను గౌరవించి ,వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత 10 సంవత్సరాలు లక్షల కోట్ల ప్రజా సంపద కొల్లగొట్టిందని, రైతురుణమాఫీ చేయడం చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని ,దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్‌ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పార్టీని తెలంగాణలో ప్రజలు నమ్మే స్థితిలోలేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రైతులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివో పత్యానాయక్,పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి,ఎంపిడివో బాలరాజురెడ్డి,డిటిసిఎస్ హన్మంతు,శ్రీనివాస్‌గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,మార్కెట్ సెక్రటరీ రవీందర్‌రెడ్డి,మండల వ్యవసాయ అధికారి జానకి రాములు,సిఈవో పల్లా తిరుపతిరెడ్డి,ఏఈవోలు సురేష్,మల్లేష్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,మాజీ వైస్ ఎంపిపికాసర్ల వెంకటేశ్వర్లు,ర్కెట్ కమిటీ డైరెక్టర్స్ పెద్దిశెట్టి సుధాకర్,సయ్యద్ దస్తగిరి, యాదగిరి రెడ్డి,ముడావత్ సీతారామ్,అమర్‌సింగ్,గ్యార శ్రీను,శంకర్,బుచ్చయ్య,మానిటరింగ్ ఆఫీసర్ శివకుమార్,సెంటర్ ఇన్చార్జ నరేష్, మాజీ సర్పంచులు మధునాయక్,బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**చండూరు,11ఏప్రిల్, ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలో గల గెస్ట్‌హౌస్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చంద్రశేఖం గౌడ్ మాట్లాడుతూ పూలే అసమానతలు లేని సమ సమాజంకోసం కృసి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. వారి ఆశయాల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంకోజి బ్రహ్మం,కల్లెట్ల మారయ్య,కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ,బెల్లంకొండ శేఖర్,పన్నాల లింగయ్యాయ,ఐతరాజు మల్లేష్,బోడ వెంకటేశం,జర్నలిస్టుల యూనియర్ నియోజకవర్గ అధ్యక్షులు రాపోలు ప్రభాకర్,ఇరిగి శంకర్,గండు రమాదేవి,ఇరిగి వెంకటేశం, బొమ్మగోని కిరణ్,తదిరులు పాల్గొన్నారు.

## 13న మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం

**చండూరు,11ఏప్రిల్,ప్రభాతవార్త:**





చండూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ఈ నెల 13 ఆదివారం ప్రమాణస్వీకారం చేస్తున్నట్లు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం తెలిపారు. ఆదివారం సాయంత్రం 4గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దోటి నారాయణ,వైస్ చైర్మన్‌గా పోలు వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లుగా పదవి ప్రమాణస్వీకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**చండూరు,11ఏప్రిల్,ప్రభాతవార్త:** చండూరు మండల కేంద్రంలోగల కస్తాల రోడ్డులోని భారతి గార్డెన్‌లో శనివారం టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలసమావేశం నిర్వహిస్తున్నట్లు మండలపార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న,మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి టిఆర్ఎస్‌పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి

**గట్టుప్పల్,11ఏప్రిల్, ప్రభాతవార్త:**




మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని,ఆయన ఆశయాలకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పూలే పాటుపడిన మహనీయుడని కొనియాడారు. సామాజిక న్యాయాన్ని బిజెపి పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ,ఎస్సీ,బిసిలకు బడ్జెట్‌లో సరైన నిధులను కేటాయించడంలేదని అన్నారు. భవిష్యత్తులో సామాజిక న్యాయం కోసంజరిగే సభలు,ప్రదర్శనలు,సదస్సులలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇటుకలసురేందర్,మనసుపాట మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**చింతపల్లి,11ఏప్రిల్,ప్రభాతవార్త:** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. చింతపల్లి గ్రామానికి చెందిన ఎర్ర వెంకటయ్య అధ్యక్షుడిగా,ఉపాధ్యక్షులుగా ఆరెకంటియాదగిరి,శెట్టిపల్లి రవీందర్,కార్యదర్శిగా కంబాలపల్లి రాజు, సాంస్కృతికశాఖ అధ్యక్షులుగా ఆరెకంటి జగన్,ఆరెకంటి విజయ్,ముస్కు శ్రీను,శెట్టిపల్లి చిరంజీవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య మాట్లాడుతూ చింతపల్లి గ్రామాభివృద్ధిలో అంబేద్కర్ యువజన సంఘం కృషి ఎనలేనిదని అన్నారు. సంఘం అభివృద్ధికి,అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజలు,సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వ్యవస్థాపక కమిటీకి,ప్రస్తుత అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు,గ్రామ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు ఎర్ర జగన్,వింజమూరి కృష్ణ,మాసని పెద్దయ్య,సంధ్య,ఏసు,నల్ల ప్రసాద్,ఎలిమినేటి నరసింహ,నల్ల కాశయ్య,గార్లపాటి మల్లయ్య,గార్లపాటి వెంకటయ్య,కంబాలపల్లి శేఖర్,ముస్కు శ్రీను,మహేష్,విష్ణు,దామెర రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు వివరాల నమోదులో జాప్యం వద్దు

**చింతపల్లి,11ఏప్రిల్,ప్రభాతవార్త:**



మిల్లర్లు వడ్ల వివరాలను ఎప్పటికప్పుడుమిల్లు రికార్డుల్లో పొందుపరచాలని, వినియోగదారుల వ్యవహారాలు,పౌరసరఫరాల ఎన్ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శుక్రవారంనాడు ఆయన చింతపల్లి మండల కేంద్రంలోని రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూవడ్ల కొనుగోలు ప్రారంభమైన నేపథ్యంలో పలు కీలక సూచనలు చేశారు. మిల్లర్లు ప్రైవేట్‌గా వడ్లు కొన్నా,కనీస మద్దతు ధరతో ధాన్యం స్వీకరించినా ఎప్పటికప్పుడు నిర్ణీత రిజిస్టలలో ప్యాడీ పర్చేజ్ వివరాలను నమోదు విధిగా జాప్యం లేకుండా చేయాలని రఘునందన్ సూచించారు. వారివెంట ఆర్ఐ వెంకటేష్ ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**చింతపల్లి,11ఏప్రిల్,ప్రభాతవార్త:** పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బిజెపి మండలాధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లాశాఖ సూచన మేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థాగతంగా గ్రామాల్లో ,బస్తీలలో పార్టీ ప్రజలకు మరింత చేరువ అవ్వాలని గావ్ చలో,బస్తీ చలో కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలోని 35వ వార్డు బూత్‌లోని మైసమ్మ అమ్మవారి దేవాలయం శుభ్రపరిచి బూత్‌లో పర్యటించడం జరిగిందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాబోయు ఎన్నికల్లో రాష్టంలో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. చలోగావ్ అభియాన్ చలో బస్తీ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రతి క్రియాశీల సభ్యుడు గ్రామాలను ఎంపిక చేసుకొని పర్యటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, శివర్ల రమేష్,బొడ్డు మహేష్,అభినవ్,కుందేళ్ల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం



**కొండమల్లేపల్లి,11ఏప్రిల్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం అని మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు అన్నారు..శుక్రవారం మండలంలోని చెన్నంనేనిపల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మైనంపాటి అశ్విన్‌రెడ్డి,మైనంపాటి వెంకట్‌రెడ్డిలు సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి, స్వయంగా పంపిణీని చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం పేదల సంక్షేమంకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఉచిత సన్నబియ్యం తోపాటు ప్రజాప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. వారివెంట మల్లేష్ యాదవ్,శ్రీపతి,ఆకనబోయిన కొండల్,లోకేష్, రేషన్ డీలర్ భీమ్‌సింగ్,కత్తుల సైదులు,నరసింహ,పెద్ద అంజయ్య, పాల్గొన్నారు.




# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

## ఎమ్మెల్యే వేముల వీరేశం,ఎమ్మెల్సీ శంకర్ నాయక్

### జై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలి

*నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 11*

నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి నకిరేకల్ పట్టణంలోని భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ :భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది.. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు గ్రామస్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారుజై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని ఈ సందర్భంగా తెలియజేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంబంధిత సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు.సామాజిక కార్యకర్తగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాటానికి బాటలు వేసిన క్రాంతి కారుడు పూలేవివక్ష లేని సమానత్వ సమాజం సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలేమహాత్మా జ్యోతిరావ్ గోవింద్ రావ్ పూలే జయంతి వేడుకలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , ఎమ్మెల్సీ శంకర్ నాయక్!!మహాత్మా జ్యోతిరావ్ గోవింద్ రావ్ పూలే జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్. నియోజకవర్గ. ప్రజాప్రతినిధులు. పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు




# .ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

### పూలమాలవేసి ఘనంగా నివాళులు

### గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే

*నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 11*

నకరేకల్ నర్రా రాఘవరెడ్డి భవనములో సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘ సేవకుడు జ్యోతిరావు పూలే 198వ జయంతి చేయడం జరిగినది ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 సంవత్సరంలో ఆయన జన్మించారు ఆయనకు పూలే పేరు ఎలా వచ్చిందంటే వాళ్ళ నాన్నగారు మొదట్లో కూరగాయలు అమ్మేవారు కాలక్రమేనా పూల వ్యాపారం చేయడం వల్ల వారికి ఇంటిపేరు పూలే గా మార్పు చెందింది జ్యోతిరావు ఏడవ సంవత్సరం వయసులో ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించాడు తర్వాత చదువు మానేశారు వ్యవసాయంలో తండ్రికి సహాయం చేసేవాడు అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్లినప్పటికీ పూలే కి పుస్తకం పట్టణం పట్ల ఆసక్తి ఎక్కువ అప్పట్లో లాంతరు వెలుతురుతో చదువుకునేవాడు చదువు పట్ల ఆసక్తి గమనించిన ఒక ముస్లిం టీచర్ ఇంటి పక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జ్యోతిరావు తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగించేలా చేశారు బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో పూలే పరిచయం జీవిత కాల స్నేహంగా మారింది చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు పూలే జ్యోతిరావుకు చిన్నప్పటినుంచి శివాజీ అంటే అభిమానం ఎక్కువ శివాజీ జార్జి వాషింగ్టన్ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి నాయకత్వం గుణాలు అలవాటయ్యాయి థామస్ రచించిన మానవ హక్కుల పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది 13 ఏళ్ల ప్రాయంలో జ్యోతిరావు కి తొమ్మిది సంవత్సరాల సావిత్రితో వివాహము జరిగింది విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఆయన తన కుటుంబ వ్యాపారమైన పూల వ్యాపారం ప్రారంభించాడు 1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహములో పూలే బిసి మాలి కులానికి చెందిన వాడవడం వల్ల కుల వివక్షకు గురయ్యాడు ఆ క్షణము నుండి కుల వివక్ష పై పోరాడాలని నిర్ణయించుకున్నాడు కుల విధానంలో ఆయన బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వకపోవడాన్ని ఆయన అభ్యంతరం తెలిపాడు బ్రాహ్మణ ఆధిపత్యాన్ని వ్యతిరేకించవలసిన దిగాను సామాన్యుల్ని ప్రోత్సహించాడు సమాజంలో సగభాగముగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడు అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా మన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం అంటారని వారికి కూడా బోధించవలసి రావడంతో ఉపాధ్యాయులు ఎవరు ముందుకు రాలేదు చివరకు జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చినది పాఠశాలను నిర్వహించలేక మూసేశాడు. తన మిత్రుడైన గోవిందు వల్వేకర్ల సహాయంతో పాఠశాలను పునర్ ప్రారంభించాడు ఆనాడు బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి అట్టి బాల్యవిహాలను వ్యతిరేకించినాడు వితంతువులకు తిరిగి పెళ్లిళ్లు నిర్వహించినాడు 1872లో ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుడ్ని పూలే దత్తత తీసుకున్నాడు కుల మత వివక్ష లేకుండా పోరాటాలు చేసినాడు 1868 లో తన ఇంటి దగ్గర స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు ఇలా అనేక సంఘ సంస్కరణలు అమల్లోకి తెచ్చిన ముఖ్య సంఘసంస్కర్త పూలే అని కొనియాడారు ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి. వంటెపాక వెంకటేశ్వర్లు .పార్టీ సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి . పార్టీ మండల కమిటీ సభ్యులు. బహు రోజు ఇందిరా. ఆకుల భాస్కర్. గురుజ .స్వరూప ఒంటెపాక కృష్ణ .గుడుగుంట్ల బుచ్చి రాములు. జిల్లా ఉపేందర్. చాపల అంజిరెడ్డి. పాలడుగు నరసింహ. తదితరులు పాల్గొన్నారు



# రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*

రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం సుంకెనపల్లి, ఏపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం



ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని పరిమితి లేకుండా సేకరిస్తామని తెలిపారు. ఏ గ్రేడ్ వరికి మద్దతు ధర రూ.2330 వస్తుందని, సన్న రకం ధాన్యానికి రూ.500 భోనస్ అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండె శ్రీశైలం, ఏఈవో వీణ కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, గుండ్రాంపల్లి, సుంకెనపల్లి, ఏపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, యాకారి లింగస్వామి, పాలెం కృష్ణయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు యాదవ్, పీఏసీఎస్ సీఈవో దంటిక రాజమల్లయ్య, మాజీ సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, గడకారి సైదులు, మాజీ ఉపసర్పంచులు రాచకొండ శ్రీనివాస్, సురిగి లింగస్వామి, డైరెక్టర్లు కక్కిరేణి రాములు, యాకారి మారయ్య, బుస్సు అంజమ్మనర్సింహ, దోర్నాల రామచంద్రం, పాలకేంద్రం చైర్మన్ వెంగళ్ రెడ్డి, నాయకులు బండ అంజయ్య, గుమ్మి కృష్ణారెడ్డి, కక్కిరేణి లింగయ్య, పంతంగి నాగవాచారి, సోమలింగం, ఆదే లక్ష్మయ్య, అయితగోని స్వామి, యాకారి నరేందర్, సురిగి స్వామి, బాతరాజు వెంకటేశం, బుస్సు శ్రీను, గోపగోని లింగస్వామి, గోపగోని శ్రీనివాస్, జవాజి శేఖర్, సిబ్బంది ఫైళ్ల రాకేష్, రైతులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్నీ పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*చిట్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

చిట్యాల పట్టణానికి చెందిన గోకుల జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె దశదిన కర్మ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం జయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఎద్దులపురి కృష్ణ, బట్టు ఐలేష్, దేశపాక రాజేష్, కోనేటి కృష్ణ తదితరులు ఉన్నారు.



# జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు

*చిట్యాల ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే అని డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా మహనీయుల విగ్రహాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడా స్వామి, నాయకులు ఎస్కే ఇబ్రహీం, పోకల అశోక్, దేశపాక రాజేష్, గంగాపురం గణేష్, బెల్లి సత్తయ్య, సిలివేరి శేఖర్, బొబ్బిలి రాంరెడ్డి, ఏర్పుల పరమేష్, కొమిడాల నర్సిరెడ్డి, పోషబోయిన నరసింహ, బోడ శ్రీను, ఎల్ల శేఖర్, నూనె శ్రీకాంత్, జిట్టా స్వామి తదితరులున్నారు.సిపిఎం ఆధ్వర్యంలో : మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పామనుగుల్ల అచ్చాలు, జిట్టా సరోజ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, గాదె ఐలేష్, రుద్రవరం మహేష్, యాదయ్య, పెంటయ్య, బి ఎస్ పి నాయకుడు గ్యార మారయ్య తదితరులున్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవ్

## భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

*వలిగొండ ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని రైతులను పంట నష్టం చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయం అంటే పండుగలాగా చేస్తున్నారని భువనగిరి శాసనసభ్యులకు కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్, రైతు సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అరూర్ పిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు బాగోలేకున్న రైతు పక్షపాతిగా, రైతు అభ్యున్నతికి పూనుకున్నాడని అన్నారు. రైతులు దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని, ఇలాంటి ఇబ్బందులు తలెత్తినా మేము ఉన్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ సెక్రటరీ వెంకటలక్ష్మి ్మ, సివిల్ సప్లై డ్యూటీ బాలమణి, మార్కెట్ సూపర్వైజర్ రమేష్, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎల్లంకి స్వామి, డైరెక్టర్ కుంభం విద్యాసాగర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, రైతులు అమాలీలు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను అమలు చేయాలి

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మహాత్మ జ్యోతిరావుపూలే 198వ జయంతి కార్యక్రమాల్లో ఎంపిడిఓ ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే పవిత్ర ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేళ్లచెరువు, వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామ పంచాయితీల కార్యాలయాల్లో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి కా ర్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అబ్దుల్ సుభానీ, గోపిశెట్టి చంద్రకళ, షేక్ అబ్దుల్ రహామాన్, కన్నెకంటి శైలజ, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశ పు పవన్‌కుమార్, షేక్ మో సిన్, గు రవారెడ్డి, ఉ అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యతోనే సమాజంలో గుర్తింపు

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సమాజంలో విద్యకి చాలా ప్రాధాన్యత లభిస్తుందని జ్యోతిబా పూలే గుర్తించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణం లో శుక్రవారం నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి ఉత్సవ కార్యక్రమం లో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో విద్య వలన ప్రాధాన్యత, గుర్తింపు లబిస్తుందని గుర్తించిన మొదటి వ్యక్తి పూలే అని , ఆనాటి కాలంలో అస్పృశ్యత, లింగ వివక్షత ఉండేదని వాటిని నిర్మూలించేందుకు, వితంతువులకి పునర్వివాహం చేసేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని అన్నారు. మహిళ సాధికారత లభిస్తే వారు సమాజానికి ఆలంబనగా నిలుస్తారని నమ్మి మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని జ్యోతి బాపూలే సోదరికి, భార్య సావిత్రి బాపూలేకి చదువు చేప్పి మొదటి మహిళల ఉపాధ్యాయురాలుని తయారుచేయటంతో మొదటి అడుగు వేశారని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు అంతరిక్ష యాత్రలు చేసే స్థాయి కి ఎదిగినారని తెలిపారు. జ్యోతిబా పూలే ఆశయాలు అమలులో భాగంగా నేడు కార్పొరేట్ పాఠశాలలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత అర్హతలున్న ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను బోదిస్తున్నామని, ఉచితంగా యూనిఫారం, పుస్తకాలు, నోట్ బుక్స్ నాణ్యమైన భోజనం, ఆర్ ఓ త్రాగునీరు అందిస్తున్నామని, జిల్లాలో 13 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిపిషియల్ ఇంటెలిజెంట్ ని ఉపయోగించి చదువు చెప్పటం జరుగుతుందని, ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోర్డులు ద్వారా బోదించటం జరుగుతుందని తెలిపారు. పాఠశాలకి వెళ్ళని విద్యార్థులని గుర్తించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందరిని పాఠశాలలో చేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో చదువు రాని విద్యార్థులు ఉండకూడదని అన్నారు. మనం అందరం తెలిసిన విద్యార్థులని ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకోవాలని మంచిగా చదివే వారికి ఏదైనా బహుమతి ఇచ్చి ప్రోత్సాహించాలని సూచించారు. తదుపరి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలించేందుకు, మహిళల విద్య , విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, అట్టడుగు వర్గాల ప్రజలను ఉన్నత స్థానానికి చేర్చేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని, జ్యోతిబా పూలే ఆశయాలు సాధించిన రోజునే మనం వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బాపూలే గారి అడుగుజాడల్లో నడుస్తూ కులగణన చేసిందని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలను అందించాలని అన్ని రంగాలలో 42 శాతం అమలు చేసేందుకు అసెంబ్లీ లో చట్టం చేసి పార్లమెంట్ కి పంపటం జరిగిందని తెలిపారు. అనంతరం బి సి ఉద్యోగుల డైరీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పి నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, బి సి అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, కుల సంఘ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు

*మోతె.. ఏప్రిల్ 11 ప్రభాత వార్త..*

. మండల అయ్యప్ప దీక్ష సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కోసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు కుంట నారాయణరెడ్డి, బొక్క వీరారెడ్డి, బొడ్డు శ్రీనివాస్, అప్పల లక్ష్మయ్య, నాగేశ్వరరావు, కృష్ణ కాంత్, కారింగుల కాశయ్య, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధి జర్నలిస్ట్

*బొమ్మలరామారం ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*



ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధి లాగా పని చేసే వారే జర్నలిస్టులని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం స్థలం కేటాయించి 22 విలేకరులకు ఇళ్లస్థలం పట్టా పత్రాలు అందజేశారు. విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు వారి సంక్షేమానికి తోడ్పడుతుందని అందులో భాగంగానే బొమ్మలరామారం మండల విలేకరులకు స్థలం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. జర్నలిస్టుల కోసం అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు జ్యోతిరావు పూలే ఆదర్శ పీరుడని వారి సతీమణి సావిత్రిబాయి జ్యోతిరావు పూలే ఇద్దరు కలిసి దేశంలో స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయం ఎదిరించి వారికి చదువు ద్వారానే విముక్తిని చదువుకుంటేనే వారికి న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో స్త్రీల చదువుపట్ల ఎంతగానో కృషి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రావు. వెంకట్ రెడ్డి. సీనియర్ అసిస్టెంట్ శోభ. మరియు మండల విలేకరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం

*బీబీనగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*



మండలంలోని రాయరావుపేట గ్రామంలో గల శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని ఎదుర్కోళ్ళు కార్యక్రమాన్ని ఘనంగా కనుల పండుగ నిర్వహించారు. అనంతరం ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా వేద పండితులచే నిర్వహించారు. అనంతరం యర్కల మీనా సుధాకర్ గౌడ్ లు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ ఉడత నవీన్, నాయకులు గంగ దారి శంకరయ్య, సత్యనారాయణ, కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

*మేళ్లచెరువు ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున న్న శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలుఅత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిం ణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదే వాచార్యులు, బట్టర్ శేషు, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలాచార్యులు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.



# దళిత బహుజన కులాల ఆశాజ్యోతి పూలే

*కోదాడ ఏప్రిల్ 11, ప్రభాతవార్త:* అంధకార సమాజానికి వెలుగు దారి చూపిన సామాజిక విప్లవకారుడు మహత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణుపుల ముత్యాలు అన్నారు మహత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో పూలే ఫోటోకు పూలమాలవేసి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బహుజన స్త్రీలకు చదువుల కోసం 1848లో తన సహచరి సావిత్రిబాయి పూలే మరియు తన స్నేహితుని చెల్లెలు ఫాతిమా షేక్ సహకారంతో భారతదేశంలో మొట్టమొదటి పాఠశాలను స్థాపించాడని, బాల్య వివాహాలు రద్దు కోసం, వితంతు స్త్రీల పునర్వివాహం కోసం కృషి చేశారన్నారు . వారికి మెరుగైన జీవితాన్ని



వితంతు శరణాలయాన్ని స్థాపించారని, జ్యోతిరావు పూలే ఒకవైపు సామాజిక అణిచివేతలపై పోరాటాన్ని సాగిస్తూనే ,గ్రామంలో ఆధిపత్య కుల, వడ్డీ వ్యాపారులు పీడిత కులాల ప్రజలపై కొనసాగుతున్న ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేశాడన్నారు ప్రజలందరి సంక్షేమం, ఆనందం, ఐక్యత, సమానత్వం కాంక్షిస్తూ అనగదొక్కబడిన కులాల ప్రజల హక్కుల కోసం చేసే పోరాటాన్ని ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో 1874లో సత్యశోధక సమాజాన్ని స్థాపించారన్నారు .ఈ సందర్భంగానే సమాజం సృష్టించిన అనేక అవరోధాలను అడ్డంకులని దాటుకుంటూ పోరాటాలు కొనసాగించిన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ లాంటి సామాజిక విప్లవకారులు చేసిన పోరాటాల నుండి మనం స్ఫూర్తి పొందాల్సింది, నేర్చుకోవాల్సింది చాలా ఉందని ,నేటి యువతీ యువకులు వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, రామారావు, గడ్డమీద శ్రీను, నాగేశ్వరరావు ,సైదులు, వెంకన్న, కోటేశ్వరావు లింగయ్య ,భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

*అనంతగిరి ఏప్రిల్ 11 ప్రాభాత వార్త:*



మండల కేంద్రంలోని హనుమంతుడి కొండపై వెలిసిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ గురుస్వామి దాతగా నిలిచి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, బాబు నాయక్, దేగ కొండయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, జగిని ప్రసాద్, చాకిరాల నరసింహారావు, కక్కిరేణి రామారావు, ప్రభాకర్, పొనుగోటి కనకయ్య, పాలిక నరసింహారావు, గాధం శ్రీను, దండు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

*ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణం లో బిజెపి పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలె విగ్రహాలు పూలమాలవేసి నివాళులర్పించారు. అ .వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతి బాపూలే అని, కాని సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు నందగంగేష్,ఓ బి సీ పట్టణ అధ్యక్షులు సంపత్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, బదుగు జాంగిర్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కంతుల శంకర్, సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బైరి.మహేందర్ గౌడ్,పట్టణ కార్యదర్శి వెంకటేష్, మహిళా మోర్చా కీర్తి ఎస్సీ మోర్చా సుక్కరాజు, తోట ప్రశాంత్, రమణ, చిలుగురి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దూది వెంకటాపురంలో బడిబాట

*రాజాపేట, ఏప్రిల్ 11 ప్రభాత వార్త*



దూది వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ప్రజల నుండి పిల్లల తల్లిదండ్రుల నుండి మంచి స్పందన రావడంతో పలువురు ప్రైవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరనున్నట్లు హామీ ఇచ్చారు. శుక్రవారం దూది వెంకటాపురం గ్రామంలో తల్లిదండ్రులను గ్రామ పెద్దలను కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను తెలియజేసారు.ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందుతున్న పథకాలు వివరిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఉపాధ్యాయుల ద్వారా హామీ ఇస్తూ బడిబాట కొనసాగింది. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల్ని దూది వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి పంపిస్తానని హామీ ఇచ్చారు. మండల విద్యాధికారి చంద రమేష్, దూది వెంకటాపురం హై స్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ చారి , రవీందర్ , శ్రీనివాస్ , ఎల్లేందర్ రెడ్డి , కనకయ్య , మధు, అఖిల్ లు పాల్గొన్నారు.

## పోషకాహారం అవగాహన కోసమే పోషణ పక్షోత్సవాలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

గర్భిణీలు, స్త్రీలకు, పిల్లలకు అందించాల్సిన పోషకాహారం విషయంలో అవగాహన కోసమే పోషణ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సోమమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 2వ అంగన్వాడి కేంద్రంలో 7వ పోషణ పక్షోత్సవాల కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాలు ఉపయోగించిన అనుబంధ పోషకాహార వంటకాలను ప్రదర్శించి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పౌష్టికాహార లోపంతో చిన్న పిల్లలలో ఎదు గుదల ఉండదని గర్భిణీలు పోషకాహారం స క్రమంగా తీసుకుంటే ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తా_రని అన్నారు. ఆహార పదార్థాలలో చిరు ధాన్యాలు,పండ్లు వం టివి ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నసీమా,ఆయా వరలక్ష్మి, తల్లులు, గర్భిణీలు,చిన్నారులు పాల్గొన్నారు.

## పైలట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల్లో ఆలస్యం

*రాజపేట ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

మండలంలో పైలట్ గ్రామంగా ఎంపిక చేసిన బూరుగుపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతంగా జరగడం లేదు. 25!! ఇండ్లు మాత్రమే అనుకున్న స్థాయిలో నిర్మాణం పనులు జరిగాయి. అధికారుల సైతం పర్యవేక్షణ లోపం ప్రధానం గా కనిపిస్తోంది. బూరుగుపల్లికి 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయ్యాయి. అందులో 32 ఇండ్లకు అప్రూవల్ రాగా 19 ఇళ్ల నిర్మాణం కోసం మార్కింగ్ జరిగింది. ఈ ఇండ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉండగా కేవలం నాలుగు ఇండ్లు మాత్రమే నిబంధనల ప్రకారం బేస్మెట్ నిర్మాణం వరకు జరిగాయి. నెల రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఇటీవల ఏ ఈ కోటయ్య ఇండ్ల నిర్మాణం పనులను నేరుగా వెళ్లి పరిశీలించగా, 4 ఇంటి నిర్మాణం పనులు బేస్మెంటు లెవల్ వరకు వచ్చాయని చెప్పారు. కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల్లో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు లబ్ధిదారులకు ఒక్క రూపాయి కూడా మంజూరి కాలేదు. నాలుగు దఫాలుగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రూ. 5 లక్షలు పూర్తిగా చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అధికారులు లబ్ధిదారులను వేగిర పెడుతున్నప్పటికీ ఫలితాలు కనిపించడం లేదు. మండలంలోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు 500లకు పైగా మంజూరి లబ్ధిదారుల ఎంపిక నిర్మాణం పనులు ప్రారంభమయ్యేందుకు అధికారులు అడుగులు వేస్తున్నట్లు, ఒక హౌసింగ్ ఏఈని కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తున్నట్లు తెలిసింది.

## జ్యోతి రావు పూలే జయంతి

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*



మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి పురస్కరించుకొని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ లో శుక్రవారం ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు ఎస్.కె మస్తాన్ మాట్లాడుతూ కుల వివక్షత కు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతిబా రావు పూలే అన్నారు.సత్య శోధక్ సమాజ్ ను స్థాపించి మహిళా, బాలికా విద్య కోసం తన సతీమణి సావిత్రి భాయి తో కలిసి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే అన్నారు. పూలే విగ్రహా న్ని అసెంబ్లీ అవరణ లో పెట్టాలని కోరుతున్న కల్వకుంట్ల కవిత పోరాటా నికి మద్దతు గా బహుజను లు కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు ఉదారి సుధాకర్, రహీమా, ములకల పల్లి రాంబాబు చేపూరి నర్సింహారావు, శీలం వెంకీ, వేణు, పల్లె ప్రకాష్, ఎస్. పద్మ, శ్రీనివాస్, వెంకట్, మహేష్ తదితరులు పాల్గొ న్నారు

## సిసి రోడ్ పనులకు శంకుస్థాపన



*అనంతగిరి ఏప్రిల్ 12 ప్రభాత వార్త:* మండలంలోని అజ్మీర తండ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 5 లక్షల రూపాయల నిధులతో శుక్రవారం నూతన సీసీ రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి నాయకులతో పాటు కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పదవతి రెడ్డి సహకారంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరావు, ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య, మాజీ ఎంపిటిసి గింజుపల్లి రమేష్, గ్రామ కార్యదర్శి అక్షయ, కాంగ్రెస్ నాయకులు అజ్మీరా సాగర్, కాంతారావు, మాజీ వార్డ్ మెంబర్ రమేష్, గాదె వెంకన్నకాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



*తుర్కపల్లి, ఏప్రిల్ 11 ప్రభాత వార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ బడుగులు, అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్య కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారుఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలుతుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తహసిల్దార్ దేశ నాయక్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక సంస్కర్త ,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కల్పన, ఆర్ ఐ లు జహంగీర్, రామారావు, సిబ్బంది పాల్గొన్నారు

# పూలే అశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్







మిర్యాలగూడ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త, అలోచనపరుడు, కుల వ్యతిరేక సంఘసంస్కర్త, రచయిత మహాత్మాజ్యోతిబాపులే అశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మహాత్మాజ్యోతిబాపులే198వ జయంతి సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి అయన విగ్రహానికి పూలమాల వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, అణగారిన కులాల ప్రజలలోవిద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేశారని, అంతేకాకుండా అయన అనుచరులు అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కుల సాధనకు సత్యశోధక్ సమితిని ఏర్పాటు చేశాడన్నారు. అయన స్ఫూర్తితోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రిఏ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి బిసిలకు 42శాతం రిజర్వేషన్ల కల్పనకు కృషి చేస్తుందన్నారు. అదే విధంగా బాలికల విద్య కొరకు 1848లో మొదటగా పాఠశాలను ఏర్పాటు చేసిన అయన భార్య సావిత్రిబాపూలేబాలికల విద్యకు నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, 25వ వార్డు ఇంచార్జిగోదాల జానకీరామ్‌రెడ్డి మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు ఎంఏ సలీం, మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతిబాపూలేను ప్రతి ఒక్కరు అదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌మహాత్మాజ్యోతిబాపూలేను ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. వ

ాహాత్మ్యాతిబాపూలే 198వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో శుక్రవారం దామరచర్ల బిసి గురుకుల బాలికల పాఠశాలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌నుపాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌పగిడి జీడయ్యయాదవ్, ఎంజెపిటి దామరచర్ల బిసి గురుకులం ప్రిన్సిపాల్ ఉమాదేవి, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి సందాల శంభయ్య, ఎటిపి సరిత, పిఇటి సుజాత, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సునీత, కవిత, అనూష తదితరులు పాల్గొన్నారు. సిపిఐ పార్టీ అధ్వర్యంలో...మహాత్మాజ్యోతిబాపూలే జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శిఎండి సయ్యద్, దళిత హక్కుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వలంపట్ల వెంకన్నలు మాట్లాడుతూ జ్యోతిబాపూలేను ప్రతి ఒక్కరు అదర్శంగాతీసుకోవాలన్నారు. వారి వెంట వెంకటాచారి, సైదులు, అశోక్, ప్రకాష్, బుచ్చయ్య, నరహరి, రాములున్నారు.

# . కార్తికేయ చెస్ లో వరల్డ్ రికార్డ్ సాధించడం అభినందనీయం

మిర్యాలగూడ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త




నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ చదరంగంలో చిన్నవయసులో గుండా కార్తికేయ సాధించడం అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. శుక్రవారం పట్టణంలోని డైమండ్ చెస్ అకాడమీ కార్యాలయంలో మాస్టర్ కార్తికేయకు నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ చెందిన నారా దేవాన్ష్ రికార్డు( 11:59 )ను బ్రేక్ చేస్తూ కేవలం 9 నిమిషాల 41 సెకండ్లలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ చెందిన కార్తికేయ సరికొత్త ప్రపంచ రికార్డు చెస్ లో నెలకొల్పడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారమన్నారు. ఈ సందర్భంగా డైమండ్ చెస్ అకాడమీ కోచ్ అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ ను అభినందించి, కార్తికేయ, తల్లిదండ్రులు మహా టీవీ రిపోర్టర్ మహేష్ చంద్రకళ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల తహసిల్దార్ జవహర్ లాల్ ,డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ ( డైమండ్) మాశెట్టి గీతాడైమండ్, సీనియర్ జర్నలిస్టులు ఖాజ హామీదుద్దీన్, ఎండి అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్. జ్యోతిబాపూలే స్ఫూర్తితో పని చేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

రచయిత, విద్యావేత్త, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో నేటి యువత పనిచేయాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు అలుగుపల్లి దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరు భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క రాజేందర్, ఆదా స్ శ్రీనివాస్, సిబ్బంది మహేష్, కలకొండశివ తదితరులున్నారు



# భీమ్ సోల్జర్స్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

మాడుగులపల్లి, ఏప్రిల్ 11ప్రభాతవార్త




మండలంలోని, తోపుచర్ల గ్రామంలో జై భీమ్ సోల్జర్స్ ఆధ్వర్యంలో, మహాత్మా జ్యోతిరావ్ పూలే 198 వ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు వల్లపుదాసు ప్రణవ్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ప్రజల లో విద్యాభివృద్ధికి, మహిళల చదువుకు, మనిషిని మహోన్నత్తుడిగా తీర్చిదిద్దే ఆయుధం విద్య మాత్రమే నని, బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యకు చేరువై, సామజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విద్య యే మూలం అని కావున ప్రతి ఒక్కరు చక్కటి విద్యానభ్యశించి మంచి ప్రయోజకులు గా ఎదగాలని మాట్లాడారు. కార్యక్రమం గ్రామస్తులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం

## -47వ వార్డు ఇంచార్జి అలీమ్

మిర్యాలగూడ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 47వ వార్డు (ఇస్లాంపురం)లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అదేశంతో పార్టీ వార్డు ఇంచార్జి ఎంఏ అలీమ్ అధ్వర్యంలో సన్న బియ్యం లబ్దిదారుడు పేద కుటుంబానికి చెందిన కారు డ్రైవర్ రాయుల పెద్దిరాజు-మాధవి దంపతులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా అలీమ్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వ చౌకధరల దుకాణం ద్వారా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతోప్రతి పేద కుటుంబానికి నెలకు సుమారు రూ.1500లు అదా అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హాజీబాబా, గఫార్, సైదా, చందు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు అంగన్వాడీ కేంద్రం లో పోషణ పక్షం కార్యక్రమం

మాడుగులపల్లి, ఏప్రిల్ 11ప్రభాత వార్త



దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల మాడుగులపల్లి మండలం లోని పాముల పాడు అంగన్వాడీ కేంద్రం లో పోషణ పక్షం కార్యక్రమంను నిర్వహించారు, ఈ కార్యక్రమం లో సిడీపిఓ చంద్రకళ పాల్గొని పోషణ పక్షం లో మహిళలు తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. బాలింతలకు, ఏడు నెలల నుంచి రెండు సంవత్స రాల వయసు గల పిల్లలకు అందించాల్సి న ఆహారంపై , గర్భిణీ మహిళలు తీసుకోవాల్సి న జాగ్రతల పై అవగాహనా కల్పించారు, పోషక విలువలు గల మిల్లెట్స్ పప్పులు, మునగకాయలు, బెల్లం మునగ ఆకుకూరలు, నువ్వులు, ఖర్జూరము, గుడ్లు ,పాలు ఎక్కువగా తల్లులు పిల్లలు తీసుకోవాలని తెలిపారు, కార్యక్రమంలో సూపర్వైజర్స్ నాగమణి, పరిమి, రజిని, ప్రైమరీ స్కూల్ టీచర్స్ కరుణాకర్, సంధ్యారాణి, సంఘ బంధం వివో లు యాదమ్మ, ఉష ,అంగన్వాడీ టీచర్స్ లక్షి ్మ జయమ్మ, ఆయాలు వసంత, నీలమ్మ మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం.

త్రిపురారం. ప్రభాతవార్త:



వ్యాపార, వాణిజ్య, గృహ, వ్యవసాయ రంగాలకు నిరంతరం నాణ్యమైన మెరుగైన విద్యుత్ సరఫరా అం దించేందుకుగాను చేపట్టే మరమతుల్లో భాగంగా ఈనెల 12న 33 కెవి కామారెడ్డి గూడెం ఫీడర్ లైన్ కు తగులుతున్న చెట్ల కొమ్మలను కొట్టేందుకుగాను ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ( ఆపరేషన్ )ఏ బాలు తెలిపారు. కామారెడ్డి గూడెం సబ్ స్టే షన్ పరిధిలోని గ్రామాల వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు.

# వరంగల్ రజతోత్సవ సభకు భారీగా తరలి రావాలి

**బి ఆర్ఎస్ ఆవిర్భావమే చారిత్రాత్మకం**

*నేరేడుచర్ల ఏప్రిల్ 11 ప్రభాత వార్త..*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివక్షత గురవుతున్న తెలంగాణ ప్రజలను చూసి చలించి అధికారాన్ని వద్దనుకొని ఉన్న అధికారాన్ని వదులుకొని రాష్ట్రం కోసం కెసిఆర్ పార్టీ ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు, ఆయన ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం శుక్రవారం నేరడుచర్లలో బి ఆర్ఎస్ శ్రేణులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమైక్యాంధ్ర రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో తెలంగాణ ప్రాంతం వ్యవసాయం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని బషీర్ బాగ్ ధర్నా చేస్తున్న రైతులపై పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి రైతులను హత్య చేశారని ఆరోపించారు, రైతుల కష్టాలు గమనించిన కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తోనే నీళ్ల నిధులు నియామకాలు ఏర్పడతాయని భావించి 2001 సంవత్సరంలో పార్టీ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు, ఉద్యమ సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎక్కడ కనిపించలేదని, తెలంగాణ ప్రయోజన వ్యతిరేకులని విమర్శించారు, రాష్ట్రంలో పలు రంగాలకు చెందిన వారు ముఖ్యమంత్రి పేరు సైతం గుర్తుంచుకోలేని స్థితిలో ఉన్నారు అనడానికి నిదర్శనం రేవంత్ రెడ్డి పాలనేనని పేర్కొన్నారు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుని తెలంగాణ ప్రభుత్వం, శ్రీశైలం ప్రాజెక్టు ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించాల్సి ఉండగా, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రెండు ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే నిర్వహిస్తూ 1100 టీఎంసీల నీటిలో 800 టీఎంసీల నీటిని తరలించి నీళ్ల దోపిడీ చేస్తున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నిద్రపోతుందని అన్నారు, 2001 సంవత్సరం నుండి 2014 సంవత్సరం వరకు ఉద్యమ పార్టీగా పోరాటాలు నిర్వహించమని, 2014 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రంలో స్వర్ణ యుగ పాలన అందించమన్నారు, 2023 నుండి రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీ ,కెసిఆర్ ఏ రక్షణాని పేర్కొన్నారు, ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు, ఈ సంవత్సరం మొత్తం ప్రజలకు గుర్తుండేలాగా రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తామని పేర్కొన్నారు, మొదట జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించారు, అనంతరం వరంగల్ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు, ఈ సమావేశంలో నేరేడుచర్ల మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ లు చెన్నబోయిన సైదులు, లకమల జ్యోతి బిక్షం, మాజీ జెడ్ పి టి సి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, పట్టణ బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కొణతం లచ్చిరెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి, రాపోలు నవీన్, వంగ శీను, జిలకర రామస్వామి, బొడ్డుపల్లి సుందరయ్య, ఇంజమూరిరాజేష్ రాజేష్, పోకబత్తిన రాజేష్, లకమల్ల రవీందర్, హుస్సేన్, తుమ్మలూరు సైదిరెడ్డి, చిట్యాల శీను, సులువ యాదగిరి, మర్రుశ్రీనివాసరావు, బానోత్ శీను నాయక్, ఇంజమూరు శీను, పోకబత్తిన శేఖర్, మాతంగి శేఖర్, సుదర్శన్, భరత్ తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

*గరిడేపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*



ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం అన్నారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను ఆయన పరిశీలించి అనంతరం సబ్ సెంటర్ వారీగా జాతీయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి సీజన్లో వివిధ రకాల వ్యాధులు రావడం సహజమని వాటిని గుర్తించి తగిన విధంగా చికిత్స పొందాలని ఆయన సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ లో ప్రతి ఒక్కరు ఉదయం పదకొండు గంటల లోపు సాయంత్రం నాలుగు గంటల అనంతరం పనులు చేసుకోవాలని కోరారు. తప్పనిసరి అయితే తప్ప మధ్యాహ్నం పూట బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగిన కాన్పుల పై ఆయన రివ్యూ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కన్పులు చేసుకునే విధంగా గర్భిణీలను ప్రోత్సహించాలన్నారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కార్యక్రమం గురించి మాట్లాడుతూ 30 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ తప్పనిసరిగా బిపి, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఉపాధి కూలీలకు వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవికాలంలో ప్రధానంగా గర్భిణీలు చిన్నపిల్లలు వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు ఓఆర్ఎస్ ప్యాకెట్లు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నజియా మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం లక్షణాలు ఉన్నవారు తప్పకుండా పరీక్ష చేయించుకోవాలని కోరారు. టిబిఏసిఎఫ్ క్యాంపులను ఎక్కువగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులు వాడేటట్లు చూడాలని క్యాంపులలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి క్షయ రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నజియా, ఏవో డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ నరేష్, ఎస్ ఓ వీరయ్య, ఎంటమాలజిస్ట్ సతీష్, పిహెచ్ఎన్ఎం శారద, అంజయ్య గౌడ్, వెంకటరమణ, రవితేజ, అశోక్, సాయి, యశోద, ఉపేందర్, సరస్వతి, కవిత తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల ప్రగతి బిజెపితోనే సాధ్యం : చల్ల శ్రీలత రెడ్డి

*గరిడేపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*



పల్లెల ప్రగతి బిజెపితోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. మండలంలోని సర్వారం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పల్లెల్లో అభివృద్ధి, సంక్షేమం మోడీ ప్రభుత్వం ద్వారానే సాధ్యపడుతుందని ఆమె తెలిపారు. మోడీ 10 సంవత్సరాల పాలనలో దేశం ఊహకందని అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు అందరూ గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యకర్తలు ప్రతి వార్డులో తిరిగి అక్కడ స్థితిగతులను పరిశీలించి ఆ వార్డు బూతులలో కమిటీలను అధ్యయనం చేసి అక్కడ ఉన్న వివిధ సంఘాల నేతలను, కవులను, కళాకారులను, క్రీడాకారులను కలిసి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివరించాలని, దీంతోపాటు ఆ వార్డులోని సమస్యలపై చర్చలు జరపాలని కోరారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు నాయకులు అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపికి మద్దతు పలికే విధంగా పని చేయాలని కోరారు. ప్రజలలో వక్ఫ్ బోర్డు సవరణలపై అవగాహన కల్పిస్తూ తద్వారా పేద ముస్లింలకు కలిగే ప్రయోజనాలను వివరించాలని కోరారు. మండల బిజెపి అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కౌన్సిలింగ్ మెంబర్ నర్సింగ్ అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు పోలిశెట్టి అంజయ్య, జనగల శ్రీను, చిత్తలూరి సోమయ్య, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, రాజు, వినయ్, పదాధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



*నేరేడుచర్ల ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతినిబీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద పూలే చిత్రపటానికి పూలమాలు వేసిన వాళ్ల అర్పించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య ఇంజమూరి వెంకటయ్య వాసా పల్లయ్య సయ్యద్ అవిరేండ్ల నాగేందర్ హుస్సేన్ కొమ్రరాజు వెంకట్ అంబటి బిక్షం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు సు రోజు సీతారాములు వడ్లమూడి ఉపేందర్ ముత్యాల భాస్కర్ బత్తిని శ్రీనివాసగౌడ్ తదితరులుపాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి జన్మదినవేడుకలు

*నేరేడుచర్లఏప్రిల్11 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలను శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులు కుమారుడుశివ చరణ్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పంచామృతఅభిషేకాలు, గణపతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు, అత్యధిక సంఖ్యలోఅయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలకు తరలివచ్చారు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచామృతం అందజేశారు. ఎస్ఐ రవీందర్ ఆలయ కమిటీ సభ్యులు కొణతం చిన్న వెంకటరెడ్డి , నాగండ్ల శ్రీధర్ ,దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి ఉప్పల లక్ష్మారెడ్డి యడవెల్లి సత్యనారాయణ రెడ్డి కొణతం సీతారాం రెడ్డి, యారవ సురేష్, దుర్గారావు, దేవులపల్లి శంకరాచారి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి,కిషోర్,దుర్గాప్రసాద్, వీరారెడ్డి,కృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, కట్ట శ్రీనివాస్ రెడ్డి బాలన సైదులు గురుస్వాములు చెన్నపల్లి శ్రీనివాస్, ఐలా శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్, నెట్టే శ్రీనివాస్ , నటరాజ్ బట్టు మధు,రామస్వామి, పూర్ణచంద్రారెడ్డి,మచ్చ శ్రీనివాస్ నాగరాజు, గుంటూరు శ్రీనివాస్,జానకి రాములు, కోటి,పొన్నం నగేష్, సుధీర్, సుఖేందర్, రామ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, వెంకటాచారి, సాయి, బెల్లంకొండ శేఖర్, రాజు, కుమార్, నాగయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

## సన్న బియ్యంతో నిరు పేదలకు కడుపునిండా భోజనం

*నేరేడుచర్ల ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

రాష్ట్రంలోనికాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ తో కడుపునిండా భోజనం చేస్తున్నారని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపాలిటీలోని 13వ వార్డులో సన్న బియ్యం లబ్ధిదారులతో భోజన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం దొడ్డు రకం బియ్యం ఇవ్వడంతో లబ్ధిదారులు తినలేక పోయారని. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడు రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్దేశంతో ఒక్కొక్కరికి 6 కేజీల సన్న బియ్యాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండు నాయక్ చింతమల్ల సైదులు కత్తి శ్రీనివాస్ రెడ్డి కొణతం మంజుల రమాదేవి ఝాన్సీ శంకరాచారి మరియమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# జ్యోతిరావుపూలే అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయం



ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాతవా ర్త

మహాత్మా జ్యోతిరావు పూలే అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, రాష్ట్ర మహిళా సాధికారిత అభివృద్ధి చైర్మన్ బండ్రు శోభారాణి లు అన్నారు. పూలె జయంతి వేడుకలు పురస్కరించుకొని, శుక్రవారం ఆలేరు పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఒక సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడని వారు గుర్తు చేసుకున్నారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షి ంచే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, చింతలపణ్ణి శ్రీనివాస్ రెడ్డి, బుగ్గ నవీన్, సురేష్, బీజాని భాస్కర్, లోకేష్, అజయ్, జహంగీర్, తుంగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సామాజిక వేత్త జ్యోతిరావ్ పూలే



రాజాపేట, ఏప్రిల్ 11 ప్రభాతవా ర్త

జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రాజపేట తహసీల్దార్ మండల పరిషత్ కార్యాలయాల వద్ద ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, ఎంపీడీవో నాగవేణి లు మాట్లాడుతూ అణగారిన వర్గాలపై కొనసాగుతున్న వివక్షతకు వ్యతిరేకంగా కుల, మత, వర్గ, లింగ, వర్ణాలకతీతంగా ప్రతీ ఒక్కరికీ విద్యను అందించడంతో పాటు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సామాజిక వేత్త జ్యోతిరావ్ పూలే అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ రాజపేట కార్యాలయంల వద్ద జరిగిన ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది, రాజాపేట మండల అఖిలపక్ష నాయకులు, ఎస్సీ , బీసీ యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

:ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త



ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన పంగ మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందడం తో ఆలేరు పెయింటర్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పంగ కిషన్ జిల్లా అధ్యక్షులు నర్సింగరావు ప్రధాన కార్యదర్శి దశరథ తమ్ముడి రమేష్ బొప్పిడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## పేదల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం

ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త



సన్నబియ్యం పంపిణీ పేదల కళ్ళలో ఆనందం చూస్తున్నామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభరాణి లు అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో తెల్లరేషన్ కార్డు సన్న బియ్యం లబ్దిదారురాలు మోతె వెంకటేష్ ఇంట్లో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి తో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సన్నబియ్యం బువ్వఎలా ఉందని లబ్దిదారురాలు అడిగారు. అవ్వ సంతోషం వ్యక్తం చేసింది. అనంతరం వారు మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నెరవేర్చిందని అన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా పేదల కళ్ళల్లో ఆనందం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. భారతదేశమంతా సన్న బియ్యం ఇవ్వాలని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మార్క్, కుళ్ళ నర్సింహులు, ఎండీ సలీం, గౌస్, కర్రే అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానస ఉల్లాసానికి దోహదపడతాయి



మోటకొండూర్ ఏప్రిల్ 11 ప్రభాత వా ర్త

క్రీడలు మానస ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ,చామల భానుచందర్ రెడ్డి అన్నారు. ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ చామల పౌండేషన్ ఆధ్వర్యంలో. యువతకు క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోస్టర్‌ను విడుదల చేశారు యువత సన్మార్గంలో పయనించాలని కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పోలీస్ శాఖ క్రీడలను ప్రోత్సహిస్తుందని క్రీడలతో మానసిక ఉల్లాసానికి దృఢత్వం స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు . ఉచిత రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 12 నుండి 18 వరకు ఉంటుందని ,టోర్నమెంట్ 20 నుండి 27 వరకు ఈ క్రీడలు కొనసాగుతాయని గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి ఉంటాయని, క్రీడల ఆర్గనైజర్లు చామల సురేష్ రెడ్డి, ప్రముఖ న్యాయ వాది సామ రాజేందర్ రెడ్డి నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గంధమల్ల శ్రీకాంత్, గోగికార్ సంపత్, కర్రె ప్రవీణ్, బచ్చుపు రవి, భీమార్జున్, గోగికార్ సంజయ్, మహమ్మద్ ఇర్ఫాన్, బొజ్జ అవినాష్, దేవరకొండ మణి, దేవరకొండ కార్తీక్, గంజి మహేందర్ రెడ్డి, బుగ్గ చరణ్, గోగికార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన బాధ్యత



తుర్కపల్లి, ఏప్రిల్ 11 ప్రభాత వార్తా

రాజ్యాంగాన్ని రక్షి ంచుకోవడం మన అందరి బాధ్యత, హక్కు అని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం కొండాపురం, వాసాలమర్రి గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలను, రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగం పై జరుగుతున్న వివక్షతను ఖండిస్తూ భారత రాజ్యాంగం విలువలను భావితరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, జిల్లా డొంకెన వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు భూక్య రాజారాం నాయక్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, గ్రామ శాఖ అధ్యక్షులు దొమ్మాట బాబు, కొన్నేదుర్వాసులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

' రాజపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

నిరుద్యోగ యువత కోసం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని రాజపేట ఎంపీడీవో నాగవేణి తెలిపారు. శుక్రవారం రాజపేటలో మీడియాతో మాట్లాడారు. ఈనెల 14వ, తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2014 తర్వాత జారీ చేయబడిన కుల ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, రేషన్ కార్డు లేని వారు ఆదాయ ధ్రువీకరణ పత్రం, 1. 50 లక్షలు రూపాయల లోపు ఆదాయం ఉండాలని, దరఖాస్తుదారుడు స్వీయ అనుభవం, పరిజ్ఞానం ఉన్న యూనిట్ నే ఎన్నుకోవాలని ఒక కుటుంబంలో ఒకరికి




## కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజెపి ప్రచారం

రాజాపేట, ఏప్రిల్ 11 ప్రభాతవా ర్త



రాజాపేట మండలం జాల గ్రామంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గావ్ చలో కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాల లేబర్ ఇన్సూరెన్స్ , పిఎం కిసాన్ సమ్మాన్ నిది , కరోనా కష్ట కాలం నుండి 2027 వరకు ఇస్తున్న ఉచిత రేషన్, వడ్లకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయడం, గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోది ఇస్తున్న నిధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆవిర్భావ దినోత్సవ జిల్లా కో కన్వీనర్ కాయితి బాల్ రెడ్డి, మండల కన్వీనర్ మెండు భగవాన్ రెడ్డి, జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు శేఖర్ రెడ్డి, జాల గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్పాల శ్రీశైలం, మునిగంటి వెంకటేష్, పిట్టల పోచయ్య గుర్రాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు నిత్యం చిరుధాన్యాలు అందించాలి

రాజపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



వాపోషణ్ పక్వాడ పక్షోత్సవాలు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలు, ప్రకృతిలో లభించే మంచి పోషక విలువలు గల ఆకుకూరలు, కూరగాయలను ప్రదర్శించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ మాట్లాడుతూ తల్లులందరు తమ కుటుంబ సభ్యులకు చిన్న పిల్లలకు ప్రతిరోజు భోజనంలో చిరుధాన్యాలతో ఏదో ఒక వెరైటీ చేసి అందించాలని, పూర్వకాలంలో చిరుధాన్యాలు తినటం వల్ల ఇప్పుడున్న వృద్ధులందరూ చాలా ఆరోగ్యంగా ఉన్నారని వారితో స్వయంగా జొన్నలతో పూర్వకాలంలో వండుకునే జొన్న సంకటిని తయారు చేసి తల్లులందరికీ రుచి చూపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్య కార్యకర్త మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న అనారోగ్యాలకు కారణం సరియైన పోషకాహారం తీసుకోకపోవడమేనని ప్రతిరోజు భోజనంలో విటమిన్స్ ప్రోటీన్స్ ఉన్న చిరుధాన్యాలు తాజా ఆకుకూరలు, కూరగాయలు , పండ్లు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు బాలమణి, మంజుల, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## చెరువులు నింపాలని కోరితే తిడతారా

ఆలేరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త



గ్రామాల్లో చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యను రైతులు అడిగినందుకు అసహనంతో రైతులను కోపగించుకోవడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాక లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గురువారం కొలనుపాకలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే ఐలయ్యను స్వయంగా కలిసిన రైతులు నీరు అందక పంటలు ఎండిపోయి తాము నష్టపోయిన దుస్థితి చెబుతుంటే పట్టించుకోకుండా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. రైతులను ఓదార్చే ధైర్యం చెప్పవలసిన బాధ్యతతో ఉన్న ఎమ్మెల్యే కనీస హామీని కూడా ఇవ్వకుండా నిరక్ష ్యంగా వెళ్లిపోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బేషారతుగా పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ ఆరె మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, మాజీ వార్డు సభ్యులు తోడేటి నరేందర్, నాయకులు బైరి కాలేంధర్ గౌడ్, ఎదునురి భాస్కర్, దాసరి ఆంజనేయులు తదితరులు ఉన్నారు

# భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి.**

నూతనకల్.. ఏప్రిల్ 11 ప్రభాతవార్త.

ఏఐసీసీ అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్ యాదవ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని సోమ్లాతండ ఆవాస గ్రామమైన జాల్ తండాలో, బక్క హేమ్లు తండాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ మండల కోఆర్డినేటర్ నకిరేకంటి మధు అధ్యక్షతన పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ అహింస పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం తేవటం జరిగిందని,అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు అమలు పరచడం జరిగిందని,ఈ రాజ్యాంగాన్ని మార్చడం కోసం బిజెపి కుట్రలు చేస్తున్నదని దీనిని ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని అందరూ ఐక్యంగా పోరాటం చేయవలసిందిగా కోరుచూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల



గురించి తెలియజేశారు.సన్న బియ్యం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, భూరెడ్డి సంజీవరెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజునాయక్,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, సాయి,దామోదర్ నాయక్, మంగున,మాజీ (ఎంపిటిసి ) నకిరకంటి వెంకన్న,ఇమ్మారెడ్డి రాజ బహదూర్ రెడ్డి,ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, కార్తీక్, బంటు బద్రి, మైనార్టీ నాయకులు జాంగిర్, పజిలుల్లా,విజయ్,కార్తీక్,రమేష్, శంకర్,ఆ గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన

తుంగతుర్తి. ఏప్రిల్ 11. ప్రభాత వార్త



చిరుధాన్యాలను తీసుకుంటే గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్లు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కొత్తగూడెం అన్నారం గ్రామాల్లో ని అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ పోషణ్ పక్షావాడ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా గర్భిణీలు, బాలింతలు ,చిన్నారులకు చిరుధాన్యాల వలన. కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగమ్మ ,కలమ్మ ,భాగ్యమ్మ ,ఉమా ,లక్ష్మీ మ్రబాయి ,శారద తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ ఏప్రిల్ 11 ప్రభాత వార్త.



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి లు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మణికంఠ మ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.రైతులు నాణ్యమైన ఆరబెట్టిన తేమ శాతం కలిగిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భూరెడ్డి సంజీవరెడ్డి,బండపల్లి సాగర్,నకరేకంటి వెంకన్న,గాజుల వెంకటయ్య, నకిరకంటి మధు, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి,మరికంటి రమేష్,బంటు మల్సూర్, గుండెబోయిన నతీష్, బండవల్లి వంహేష్, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు,రైతులు,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

మోతె ఏప్రిల్ 11 ప్రభాత వార్త.



మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దుషర్ల సోమయ్య గారి మనువని వివాహ వేడుకకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, గురువారెడ్డి, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

నూతనకల్.. ఏప్రిల్ 11 ప్రభాత వార్త..



మహిళా విద్య, సామాజిక సేవకై వారి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత,ఎంపీ ఓ శశికళ, పంచాయతీ కార్యదర్శులు శర్మ, మధు,వెంకన్న,వెంకట్ రెడ్డి, గంగరాజు,అనిల్,శ్రీనాథ్,ఉమేష్, రమేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పులే జయంతి

మోతె... ఏప్రిల్ 11 ప్రభాత వార్త...



మోతె మండల కేంద్రం లో శుక్రవారం పల్లెల పరివర్తన సొసైటీ చైర్మన్ పల్లెల లక్ష్మణ్ ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతిరావు పులే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ,యం పి డి ఓ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి మహిళ చదువుకోవాలని మహిళా చదువు తో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపిపాలనే ఆకాంక్ష తో మొట్ట మొదటి సారిగా తన భార్య సావిత్రి భాయి పులేకు విద్యను నేర్పించి మొదటి గురువుగా తీర్చి దిద్దిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ లావణ్య ,యస్ ఐ యాదవేందర్ రెడ్డి ,కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ,పల్లెల పరివర్తన సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ పల్లెల ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెలుగు వీరన్న, సి ఆర్ పి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు సాలయ్య ఏ ఐ యు డబ్ల్యూ సి జిల్లా చైర్మన్ డి చిరంజీవి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఆర్వ పల్లి గణేష్ ,పులి ఈదయ్య ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గడ్డం రామి రెడ్డి ,బొక్క ఉపేందర్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ డి రాములు ,సామ రామ్ రెడ్డి ,గ్రామ కార్య దర్శి బక్కయ్య పల్లెల రాము, ఇంద్ల పరుశరాములు,బొడ్డు నర్సయ్య, నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు

సూర్యాపేట వార్త

## పరామర్శ

మద్దిరాల/ ఏప్రిల్ 11: ప్రభాత వార్త:



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంపాక చంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లు అశోక్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చామకూరి శ్రీనివాస్ సేవాదళ్ మండల అధ్యక్షులు వల్లపు రమేష్ రాంపాక అబ్బయ్య రాంపాక రవి కొడిశాల లింగయ్య ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మోతె.. ఏప్రిల్ 11 ప్రభాత వార్త..



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నారి గూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామనాయకులు ,కార్యకర్తలు ,రైతులు,తదితరులు,పాల్గొన్నారు

## యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

ఎస్సై నాగారం ఏప్రిల్ 11 ప్రభాతవార్త

యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నాగారం ఎస్సై ఐలయ్య అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో పోలీస్ కళాబృందం చే గంజాయి డ్రగ్స్ ఆన్లైన్ బెట్టి సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం పోలీసులు పని చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో శాంతి భద్రతలు అదుపులో ఉంటే ప్రశాంత వాతావరణం నెలకొని గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల నడవడిక పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మహిళల కోసం ప్రత్యేక చట్టాలు ఏర్పడ్డాయని ఎవరైనా మహిళలను వేధింపుల గురి చేసినట్లయితే షి టీం నెంబర్ 8712686056 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. యువత అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనవద్దని కోరారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వల్కి వెంకన్న కానిస్టేబుల్స్ శ్రీనివాస్ నరేష్ కమలాకర్ నరసింహ హోంగార్డు వీరన్న పోలీస్ కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య గోపయ్య చారి కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సామాజిక విప్లవకారుడు, అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా పాటుపడాలని పలువురు బిసి సంఘాల నాయకులు పేర్కొన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో శుక్రవారం బిసి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తిక్ ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగయ్యగౌడ్, కుక్కల నర్సింహా, మునుకుంట్ల సత్యనారాయణ, ఆదిమూలం శంకర్, సిలివేరు శ్రీనివాస్, సుర్వి నర్సింహగౌడ్, సూర్యతేజ, బండిఒగారి వెంకట్, ముప్పిడి కృష్ణచైతన్య, లింగస్వామి, కొండోజు సంతోష్, పసుల యాదయ్య, గంగాపురం శ్రీను, శ్యామ్, నవీన్, తోనేశ్వర్, శైలేందర్, చరణ్ తదితరులున్నారు.సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో..సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక



కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. పట్టణ కమిటీ అధ్యక్షులు గోశిక కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎండి.పాషా, బావాండ్లపల్లి స్వామి, బత్తుల దాసు, బొడ్డు రాజు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, తిగుళ్ల శ్రీను, బత్తుల రమేష్, యాదయ్య, బాబు, బోయ యాదయ్య, కలకుంట్ల శివ తదితరులున్నారు.

## చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చలపతి ప్రమాణ స్వీకారం

చౌటుప్పల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

న్యాయవాదులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి అన్నారు. స్థానిక బార్ అసోసియేషన్ చాంబర్‌లో శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షునిగా రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అల్లి స్వాతి, కోశాధికారిగా జెల్లా రమేష్, గ్రంథాలయ కార్యదర్శిగా జక్కర్తి శేఖర్, ఆటలు, సాంస్కృతిక కార్యదర్శిగా దేశబోయి శ్రీశైలం, కార్యవర్గ సభ్యులుగా ఎండి.ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్‌లు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, బెన్నూరు రాధాకిషన్‌రావు, మాజీ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్,



తాడూరి పరమేష్, తడక మోహన్, ఎం.సత్తిరెడ్డి, భిక్షపతి, పాల పరమేష్, బడుగు శ్రీకాంత్, రిక్కల సత్తిరెడ్డి, జంగయ్య, శంకర్, భరత్ చంద్ర, శ్రీశైలం తదితరులున్నారు.

## చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా ఆకుల ఇంద్రసేనారెడ్డిలను నియమిస్తూ ఎపిసి సెక్రటరీ ఎం.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా బోయ వెంకటేశం, కరంటోతు శంకర్, ఢిల్లీ చంద్రకళ, చెప్పిడి సంజీవరెడ్డి, కాటెపల్లి నవీన్‌గౌడ్, మహ్మద్ గౌస్‌ఖాన్, చిమ్ముల వెంకటప్రెడ్డి, పబ్బు శ్రీకాంత్, మర్రి రిజిరెడ్డి, సుర్వి వెంకటేశం, దాచెపల్లి విజయ్, గజ్జల కృష్ణమూర్తిలను నియమించింది. వెలిమినేడు సింగిల్‌విండో చైర్మన్, జిల్లా మార్కెటింగ్ శాఖా అధికారి, మండల వ్యవసాయ శాఖ అధికారి, చైర్మన్/స్పెషల్ ఆఫీసర్ మున్సిపల్ కమిటీ చౌటుప్పల్‌ను సభ్యులుగా ప్రకటించారు. కాగా వెంకటయ్య, ఇంద్రసేనారెడ్డిలను నియామకానికి సహకరించిన మునుగోడు





ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా ఆకుల ఇంద్రసేనారెడ్డిల నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

భువనగిరి ,ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల ప్రజలకు తాను అండగా నిలిచి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పన కృషిచేసిన మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అఖిలభారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండబోయిన అయోధ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా భువనగిరి పట్టణ కేంద్రంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ..ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ముక్కెర్ల సతీష్ యాదవ్ , ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ యాదవ్ ,విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ,గొర్ల కాపర సహకార సంఘం మండల అధ్యక్షులు సోము రమేష్ , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## మనిషిని మహోన్నత్తుడిగా తీర్చి దిద్దేది విద్య మాత్రమే

మాడుగులపల్లి, ఏప్రిల్ 11ప్రభాత వార్త



మహాత్మా జ్యోతిరావు పూలె 198 జయంతి ని పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయంలో, పూలె చిత్ర పటానికి పూల మాలవేసిన తహసీల్దార్ సురేష్ కుమార్, ఆయన మాట్లాడుతూ సామాజిక పరివర్తనపై అలుపెరుగనిపోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, సత్య షోదక సమాజ స్థాపకుడు, మనిషిని మహోన్నత్తుడి గా తీర్చి దిద్దేది విద్య ఒక్కటే నని బలంగా నమ్మి, బడుగు బలహీన వర్గాలకు విద్యాందించిన గొప్ప మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలె అని మాట్లాడారు. కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది వామని, జానయ్య, నాగార్జున, ఉపేందర్, చంద్ర మోళి, షమీన లున్నారు.

## పత్తి, మిర్చి పంటలకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

మేళ్లచెరువు ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం జరిగిన తెలంగాణ రైతు సంఘ 89వ ఆవిర్భావ దినోత్సవ కార్య క్రమాలలో సంఘ అధ్యక్షులు బద్దెల సైదులు మాట్లా డుతూ మేళ్లచెరువులో పత్తి, మిర్చి పంటల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైతులందరికీ రుణమాఫీ చేయాలని, వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సంఘ ముఖ్య నాయకులు వట్టెపు సైదులు,మేడిపల్లి అశోక్,భావన ఆదినారా అన్ని గ్రామాలకు చెందిన రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

: ఆర్డిఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ ఆర్డిఓ వెల్మ శేఖర్‌రెడ్డి అన్నారు. చిన్నకొండూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తహశీల్దార్ హరికృష్ణలతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలన్న లక్ష్యంతో గ్రామ, గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కేంద్రాలకు వచ్చే రైతులు కల్లాల వద్దనే వడ్లను శుద్ధి చేసుకుని తీసుకరావడంతో త్వరగా కాంటాలు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ కొప్పుల సుధాకర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, అర్ధం వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచులు చింతపల్లి వెంకట్‌రెడ్డి, బక్క శ్రీనాథ్, ఎలుకరాజు యాదగిరి, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు, రైతులు తదితరులున్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

చౌటుప్పల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడుగుపెట్టనీయోనని, బ్రిటీష్ వారి కన్నా ప్రమాదం అనే పదాలను తీవ్రంగా ఖండిస్తూ బిజెపి మున్సిపల్, మండల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యమైన పదవిలో ఉంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కడారి కల్పన, కె.అశోక్, దూదల భిక్షం, రామనగోని శంకరయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, చినుకని మల్లేశం, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, రిక్కల సుధాకర్‌రెడ్డి, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం, కడవేరు పాండు, వెల్లంకి పాండు, కాసుల వెంకటేశం, గోశిక నీరజ, రాదారపు సత్తయ్య, చీకూరి ప్రభాకర్, వెంకటేశం, బావనారుషి, ధనుంజయ్య, మునగాల తిరుపతిరెడ్డి, దిండు భాస్కర్, పబ్బు వంశీ, ప్రవీణ్, దామోదర్‌రెడ్డి, సతితరెడ్డి, వేణు తదితరులున్నారు.



# గూడ మధుసూదన్ గౌడ్ సేవలు చిరస్మరణీయం

**మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**

*గుండాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యమ పోరులో చురుకైన పాత్ర పోషించడంతోపాటు గుండాల మండలాన్ని తిరిగి యాదాద్రి జిల్లాలో విలీనం చేయాలని శ్రీకారం చుట్టిన కీర్తిశేషులు గూడ మధుసూదన్ గౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు .శుక్రవారం ఆయన గుండాల మండలం సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన గూడ మధుసూదన్ గౌడ్ విగ్రహవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తూ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ముందు వరుసలో ఉన్నారన్నారు. .ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు గడ్డమీది



పాండరి, మందడి రామకృష్ణారెడ్డి, మహమ్మద్ ఖలీల్ ,బబ్బూరి సుధాకర్, సూదగాని రామచంద్రయ్య, బడక వెంకన్న, జంపాల సోమన్న, దంతూరి మల్లయ్య ,మొగులాల్, బడక మల్లయ్య, మాదర బోయిన శ్రీనివాస్ యాదవ్ ,పడకంటి సత్యనారాయణ, బడక వెంకన్న, యామ గాని బాలయ్య గౌడ్, గడ్డమీది పరశురాములు, బత్తిని మహేష్, కోల ప్రవీణ్ ,గడ్డమీది మహోదయ ,దంతూరి అనిల్ ,కందుకూరి చందు, మిర్యాల కుమార్, గడ్డమీద సోమయ్య, చ రాజయ్య, గూడ రాజబోసు, కాసం నగేష్, గూడయాదయ్య, బత్తిని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వక్ఫ్ బిల్లు రద్దు చేయాలి

*బీబీనగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*



బీబీనగర్ పట్టణ కేంద్రంలోని జామా మస్జిద్ ముందు శుక్రవారం రెండు మజీద్ కమిటీల ఆధ్వర్యంలో నూతన వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మహమ్మద్ అతహర్, కుతుబుద్దీన్ లు మాట్లాడుతూ ముస్లింల హక్కులను కాలరాసే విధంగా నూతన వక్ఫ్ బిల్లు ఉన్నదని అన్నారు. ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ భూములను రాబోయే తరాలకు కాకుండా చేసే విధంగా ఉన్నదని వెంటనే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం పట్ల సుప్రీంకోర్టు పట్ల మాకు నమ్మకం ఉండదని తెలిపారు. భారతదేశంలో మొత్తం ముస్లింలకు అన్యాయం జరిగే విధంగా ఈ బిల్లు ఉన్నదని బిల్లును వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజులలో దేశంలోని ముస్లిం అంతా కలిసి నిరసన చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బిల్లు వెనక్కి తీసుకోకపోతే మత పెద్దలు చెప్పే విధంగా నిరసన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోహిన్, మిస్బా, దస్తగిరి, కాజా మైనుద్దీన్, రషీద్, అజార్, రఫిక్, ఇస్మాయిల్ కరీం, అజీమ్, బిలాల్ పసి, బసిరుద్దీన్, మస్తాన్, అంజాద్, జహంగీర్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల

*ుగుండాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*

గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో మహాత్మజ్యోతిబా పూలే జయంతి ఎ నిర్వపి ాంచారు .గుండాల మండల కేంద్రంలోని నూతన విగ్రహ నిర్మాణం కోసం సిద్ధమైన వేదిక వద్ద పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ మాట్లాడుతూ ఇలాంటి మహానుభావుల విగ్రహాలను ప్రతి గ్రామంలో స్థాపించి వారు చేసిన కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లి ప్రజల ను చైతన్య పరచవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆనాడు ప్రజలకు అవగాహన లేక ప్రతి కుటుంబంలో బానిస బతుకును బతికిన ప్రజలను ప్రతి కుటుంబంలో విద్య అందించి ప్రతి వ్యక్తిని చైతన్యపరిచిన వ్యక్తులు జ్యోతి రావు బాబు పులే ఆశాలను నేటి సమాజాన్ని తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం ప్రెసిడెంట్ ఆవుల సురేందర్, పద్మశాలి కుల సంఘ యాదాద్రి జిల్లా కార్యదర్శి పగడాల అంబదాసు, ఆది కిషన్ , మాజీ సర్పంచులు జంపాల కొమరయ్య, కోడెల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

*అడ్డగూడూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*

ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆపార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం పూలే ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చంద్రయ్య, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సోమయ్య, కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, సురేష్, సోమన్న, శ్రీను, నాగరాజు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

అడ్డగూడూర్ ఏప్రిల్ 11( ప్రజా వాయిస్)అడ్డగూడూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన్నాగిటి జోజి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న ఘనంగా జరుపుకోవాలని అన్నారు.ఆయన మహారాష్ట్రలో జన్మించిన కుల వ్యతిరేక కార్యకర్త, రచయిత, ఆలోచనాపరుడు మరియు సామాజిక సంస్కర్త. భారతదేశంలో, సామాజిక మార్పును పెంపొందించడంలో ఆయన చేసిన కృషి మరియు సహకారాన్ని గౌరవించడానికి ప్రతి సంవత్సరం జ్యోతిబా ఫూలే జయంతిని జరుపుకుంటారు.ఈ రోజున దేశ పౌరులు బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన సామాజిక సంస్కర్త గురించి బాగా అర్థం చేసుకోవాలి. జ్యోతిబా, ఆయన సాధారణంగా పిలువబడేవారు, మరియు ఆయన భార్య సావిత్రిబాయి ఫూలే భారతదేశంలో మహిళల విద్య కోసం కృషి చేశారాని అన్నారు. మహిళలు తరగతులకు హాజరు కావడానికి వీలు కల్పించిన మొదటి వ్యక్తులు వీరు.మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి నాడు, మనమందరం ఆయన సమాజానికి చేసిన కృషిని గుర్తుంచుకుని జరుపుకోవాలి. సామాజిక సంస్కర్తగా ఆయన కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులు మరియు చేసిన త్యాగాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలనీ మాట్లాడరు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెడ చంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిత్తలూరు, సోమన్న మాజీ డైరెక్టర్ బోడ యాదగిరి, బాలెంల సురేష్, కన్నెబోయిన గంగరాజు,బొమ్మగాని సైదులు,అలువాలశంకరయ్య, మాజీ ఎంపీటీసీ బాకీ బాలయ్య అల్లం వెంకన్న,చెరుకు వెంకన్న బాకీ రాంబాబు మధు ఖమ్మం,మందుల సోమన్న,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు

*బొమ్మలరామారం ఏప్రిల్ 11 ప్రభాతవార్త :*



ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈవో శోభారాణి అన్నారు శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని రంగాపూర్ లో నర్సరీని పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలు నిండు ఎండలో పనిచేస్తారని వారికి ఎండ నుండి ఉపశమనం కలగడానికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ రాజు యువ వికాసం అప్లికేషన్. ఇందిరమ్మ ఇండ్లపై అధికారులకు సూచన చేశారు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో లేకపోతే అట్టి అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజా త్రివిక్రమ్. ఎంపీ ఓ శ్రీమాలిని. సూపరిండెంట్ జ్ఞాన ప్రకాష్ ఏపీవో శ్రీలక్ష్మి ్మ. జడ్పీ సీఈఓ కార్యాలయ సిబ్బంది జయ. తదితరులు పాల్గొన్నారు...

## బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

*మోత్కూర్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మనందరికీ దిక్సూచి జ్యోతిరావు పూలే అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గడ్డం నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ సమాజంలో వెనకబడిన కులాలు రిజర్వేషన్ ప్రాతిపదికన ఉన్నత శిఖరాల అధిరోహించినప్పుడే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు సమాజంలో ఎదుగుతారని జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు అందరం కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఎస్సీలకు జ్యోతిరావు పూలే కలలుగన్న రాష్ట్రాన్ని నిర్మించడం కోసం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. స్థానిక ఇంచార్జతహసిల్దార్ ఉపేందర్,ఎంపీడీవో రవీందర్ నాయక్,, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్,స్థానిక ఎస్సై నాగరాజు, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి లక్షి ్మ నరసింహ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగొని రామచంద్ర గౌడ్, అవిశెట్టి ఆవిలిమలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం పార్టీ నాయకుడు బొల్లు యాదగిరి, సిపిఐ జిల్లా నాయకులు చెడే చంద్రయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, రాచకొండ బాలరాజు గౌడ్ బొడ్డు పెల్లి కళ్యాణ్ చక్రవర్తి బయని రాజు కోమటి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు



## ప్రతి పేదవాడు ధనవంతుడు తిన్న అన్నమే తినాలి

*వలిగొండ ఏప్రిల్ 11 ప్రభాతవార్త:*



ప్రతి పేదవాడు ధనవంతుడు తిన్న అన్నమే తినాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేహమని అందుకోసమే రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తున్నారని భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మల్లె పెల్లిలో సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహ భక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా భోజనం పెట్టిన బండి నరసింహ లక్ష్మమ్మ దంపతులకు చీర సారా పెట్టి అభినందించారు.రాష్ట్ర ప్రజలంతా పౌష్టికాహారం తినాలన్న లక్ష ్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య, కుంభ విద్యసాగర్ రెడ్డి, మండల పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ అభ్యునయ వాది జ్యోతిరావు పూలే

*వలిగొండ ఏప్రిల్ 11 ప్రభాతవార్త*



: మహాత్మ జ్యోతిరావు పూలే మహిళా అభ్యునయ వాది, మహిళల అభివృద్ధికి పాటుపడిన ఆద ర్శప్రాయుడు గొప్ప సంఘ సంస్కర్త అని భువనగిరి శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం స్థానిక ప్రధాన కూడలిలో బీసీ సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికి, వారి విద్యాభివృద్ధికి పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త అని, మానవత వాదని, ఆయన ఆశయ సాధన కోసం యువత పనిచేయాలని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన ఆశయ సాధనలో భాగంగా బీసీ కులఘనఘ, ఎస్సీ వర్గీకరణ చేపట్టారని అన్నారు. తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ప్రజాసంఘాల నాయకులు సిర్పాంగి స్వామి, శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కుష్టయ్య , డిసిసి వైస్ ప్రెసిడెంట్ వాకిట అనంతరెడ్డి, కమిటీ చైర్మన్ బీమా నాయక్, మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

అనాధ, పాక్షి క అనాధ పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం నిధుల మంజూరులో పెద్ద పీట వేస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం భువనగిరి బై పాస్ రోడ్ సింగన్నగూడెం ఎస్సి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ చౌరస్తా సముదాయం పక్కన దాదాపు 1 కోటి 34 లక్షల అంచనాతో బాలసదనం భవనాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని, నిర్మాణ పనులు 6 నెలల వ్యవధిలో పూర్తిచేసి 6 నుండి 18 సంవత్సరాల లోపు వయసు అనాధ, పాక్షి క పిల్లలకు ఉపయోగపడేలా భవనం అందంగా తీర్చిదిద్దాలని, త్వరతగతిన పనులు పూర్తి చేసి



అందించాలన్నారు.కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగంప సి డి పి ఓ రమ, బీ ఆర్ బీ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి ్మ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు ఈ గడ్డ పైన నే పుట్టడం మన అందరి అదృష్టం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



మహనీయులైన మహాత్మా జ్యోతిబాపూలే ఈ గడ్డపై పుట్టడం మన అందరి అదృష్టం అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని జగదేవ్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ దేశంలో ఎన్నో మార్పుల కోసం మహాత్మ జ్యోతిబాపూలే కారణమని అన్నారు. మహనీయులు ఏప్రిల్ 11 , 1827 వ సంవత్సరం జన్మించారని, వారు ఒక సామాజిక పరివర్తనగా తీసుకొని నాడు సాంఘిక దురాచారాలకు పోరాడి సామాజిక మార్పు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. పూలే అంటే అందరివాడు అంటూ కులాల భేదం లేకుండా సామాజిక న్యాయం అనే కోరుకున్నారన్నారు. కులాలకు అతీతంగా పనిచేయాలని అణగారిన వర్గాలను పైకి తీసుకొని రావాలనే దిశగా, ఆ కష్టానికి ఫలితమే ఈ దేశం ముందుకు పోతుందన్నారు. పేదవారు మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పాఠశాలల్లో, హాస్టల్స్ లో ప్రతి విద్యార్థి కడుపు నిండా అన్నం తినాలనే సంకల్పంతో మెస్ చార్జీలు పెంచి సన్న బియ్యంతో రుచికరమైన అందించేందుకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. భువనగిరి పట్టణంలోని టౌన్ హాలుకు పూలే పేరు పెట్టుకుని వారి యొక్క ఆశయాలను విద్యార్థులు, ప్రతి ఒకరు స్ఫూర్తిగా తీసుకొని ఒక స్టడీ సర్కిల్ గా విద్యార్థులు ఉపయోగించుకొని జీవితంలో ఎదగాలన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఈరోజు మహాత్మా జ్యోతిబాపూలే మహనీయుల జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఎంతో సంతోషమన్నారు. పేద వారి సమస్య పరిష్కరించాలన్నదే ఈ జయంతి యొక్క ఉద్దేశమని అన్నారు. ఏప్రిల్ మాసం మొత్తం మహనీయుల జయంతి ఉత్సవాలు ఉన్నందున్న ఒక పండుగ వాతావరణంలో నిర్వహించు కుంటున్నామని , సమ సమాజానికి నిర్మాణం చేయాలని, అట్టడుగున వర్గాల వారిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పేదలకు అతీతంగా కులాల భేదం లేకుండా ప్రతి బీద కుటుంబం కడుపునిండా అన్నం తినాలనే లక్ష ్యంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ప్రతి ఇంట్లో పిల్లలు మంచిగా చదువుకొని జీవితంలో బీద స్తితి పోవాలంటే తరతరాలను మార్చేది చదువు ఒక్కటేనని, కులాల అంతరాలు పోవాలంటే చదివే చిరునామా అని దానికి విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, మున్సిపల్ కమిషనర్ రాజలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్ , వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట

)రైతులు నాణ్యమైన ధాన్యంను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.శుక్రవారం చివ్వేంల మండలం బీబీగూడెం లో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దొడ్డు రకం వడ్లు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం లో తాలు, పొల్లు లేకుండా తేమ శాతం 17 వచ్చిన దొడ్డు రకం వడ్లకి రూ. 2320 /, సన్న రకం వడ్లకి అదనంగా బోనస్ రూ. 500 తో కలిపి రూ. 2820 / పొందవచ్చు అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ సంతోష్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జగదీశ్వరరెడ్డి, సెంటర్ ఇంచార్జి సరిత,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చెడు వ్యసనాలపై అప్రమత్తంగా ఉండాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 11

విద్యార్థులు చెడు వ్యాసనాలపై అప్రమత్తంగా ఉండాలని యాంటి నార్కోటిక్ సోల్జర్, ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి విద్యార్థులకు సూచించారు. శు కవారం చెర్వుగట్టు లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ అండ్ జూనియర్ కాలేజీ నందు ఇంపాక్ట్ సంస్థ మరియు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వం ్యంలో నిర్వహించిన అవగా హన



సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.అనంతరం ఇంపాక్ట్ సిర్టిఫైడ్ ట్రైనర్ బింగి శ్రీనివాస్ విద్యార్థులకు గోల్ సెట్టింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు దరావత్ బాళోజి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందాలి

### - జిల్లా పరిషత్ సిఈవో పివి.అప్పారావు

మేళ్లచెరువు ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం ఉపాధిహామీ నిధులతో వ్యవసాయ భూములకు రోడ్డు ఫార్మేషన్ జరుగుతున్న పనులను జిల్లా పరిషత్ సిఈవో పి.వి. అప్పారావు పరిశీలించారు. తదుపరి ఐకెపి లక్ష్మి పద్మావతి మహిళ సంఘం, ఇందిరా మహిళ శక్తి కార్యక్రమాల్లో భాగంగా తయారు చేస్తున్న కారంపొడి, పసుపు, జొన్నపిండి, రాగిపిండి ఉత్పత్తులను పరిశీలించారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశ ంలో జడ్పీసిఈవో మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేయాలని ఈ నిధులతో గ్రామాలన్నీ అభివృద్ధి చెందాలని కోరారు. ఉపాధి హామీ నిధులతో గ్రామాల పురవీధుల్లో రోడ్డు పనులు జరుగుతు న్నాయని, వ్యవసాయ భూములకు రోడ్డు ఫార్మేషన్ పనులు జరుగుతున్నాయని, గ్రామాలతోపాటు వ్యవసాయ భూములు అభివృద్ధి చెందాలని, గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున ్న కూలీల కుటుంబాలు అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతిరోజు ఉపాధి హామీ కూలీలకు రూ.300లు రాబడి గిట్టుబాటు కావాలని చేసే పనులు నాణ్యతగా ఉండాలని కోరారు. ఉపాధి హామీ నిధులతో చేపట్టవలసిన పనుల గురించి ఐకెపి మహిళ సంఘాల అభివృద్ధి గురించి సుదీర్ఘంగా అనేక సలహాల తో, సూచనలతో వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడివో ఖాజా అజ్గర్అలీ,ఏపివో కనె ్నకంటి శైలజ,ఏపిఎం రాంశెట్టి శ్రీనివాసరావు,ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫ రీద్,అబ్దుల్ సుభానీ,గోపిశెట్టి చంద్రకళ,అల్లుబెల్లి సందీప్‌రెడ్డి,అశ్విని,కృష్ణవేణి,కృష్ణ,షేక్ అబ్దుల్ రహమాన్‌తోపాటు మండల పరిషత్,ఉపాధి హామీ,ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్లు కొనేది రేషన్ బియ్యం ఇచ్చేది కేంద్రమే

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 11



వడ్లు కొనేది ఇచ్చేది కేంద్రమేనని తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు డా॥నాగం వర్షిత్ రెడ్డి.శుక్రవారం గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా మండలంలోని అక్కేనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలు గురించి ఆరాతీశారు.అనంతరం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడ రైతులను కలువగా రైతులు కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరి కాయ కొట్టి ఎమ్మెల్యే ప్రారంభించారు కానీ 20 రోజుల నుండి ఇప్పటి వరకు కాంట పెట్టలేదు అని అకాల వర్షాలు కురుస్తున్నందున అందరూ భయపడుతున్నరు,కానీ అధికారులు కనీసం స్పందిస్తలేరు, కొనుగోలు కేంద్ర వద్ద కనీసం మంచి నీరు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దనిపై .ప్రతి గ్రామంలో అర్హులకు అన్ని సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రజల తరపున పోరాటాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ బిజెఐఎం కార్యదర్శి పజ్జూరు వెంకటరెడ్డి, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి రాపోలు గాయత్రి, బిజెవైఎం మాజీ నియోజకవర్గ కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, జిల్లా నాయకులు రాపోలు సంతోష్ ,మేడబోయిన శ్రీనివాస్, వడ్డేగోని రామలింగం ,ఎడమ పురుషోత్తం రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు అక్కనపల్లి సత్తయ్య, అక్కినపల్లి బూత్ అధ్యక్షులు మర్రి రాజ్ కుమార్ ,మిడిదొడ్డి లింగస్వామి ,మండల నాయకులు కావటి సత్తయ్య, బేక్కంటి గణేష్, బద్దం సూర్యప్రకాశ్ రెడ్డి ,ఒల్లోజు శివకుమార్ ,మేడి గణేష్ ,పాలకుడు రమేష్, కొత్త మహేష్ ,పానుగుల శివ ,అంతటి రవి, పుల్ల సందీప్ రెడ్డి ,మిడిదొడ్డి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద, బడుగు వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషి అనిర్వచనీయం

## - డీఈ శ్రీనివాస్

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

భారతదేశంలో పేద, బడుగు, నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబారావు పూలే అని సూర్యాపేట విద్యుత్ డీఈ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట గల జ్యోతిబారావు పూలే విగ్రహం వద్ద ఆయన జయంతి సందర్భంగా పూలమాలలువేసి విద్యుత్ ఉద్యోగులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్న వర్గాల విద్యాభివృద్ధితోపాటు సామాజిక న్యాయం కోసం కృషి చేసి బాలిక విద్యను ప్రోత్సహించిన గొప్ప ఆదర్శప్రాయుడు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈ వెంకట కృష్ణయ్య, టిఆర్‌వికెఎస్‌యూని యన్ రాష్ట్ర అధ్యక్షులు పోతురాజు రమేష్‌బాబు, జిల్లా కార్యదర్శి గుండు పరుశురాములు, విద్యుత్ కార్మిక సంఘం నాయకులు కోటయ్య, జి. సమ్మయ్య, ఏ. శ్రీను, డి.

వెంకటేశ్వర్లు, వీరబాబు, ఎ. రాజు, వెంకటనారాయణ, నాగేశ్వరరావు, జి. శ్రీను, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిబారావు పూలే 198వ జయంతి వేడుకలలో శుక్రవారం బిసి సంఘం కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు పాల్గొని మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతోపాటు సత్యశోధక్ సమాజ్ సంస్థను స్థాపించి ఎన్నో సంస్కరణలు తీసుకురావడానికి కృషి చేసిన వ్యక్తి పూలే అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, చేపూరి నర్సింహాచారి, బండి నాగేశ్వరరావు, కొరివి వీరయ్య, శెట్టి శ్రీనివాస్, కర్నె కృష్ణ, రా ములు, అమరయ్య, కొట్టు శేఖర్, మధు, గణేష్, రాళ్లబండి రామారావు



తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా జెఏసి ఆధ్వర్యంలో ...

ఉస్మానియా జెఏసి నేత సోమగాని నరేందర్‌గౌడ్, హైకోర్టు న్యాయవాది ఇస్లావత్ బాలాజీనాయక్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా కో దాడ రోడ్డులో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, సామాజిక వివక్ష తకు వ్యతిరేకంగా ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. జీవితాంతం సమాజంలో మార్పుకోసం కృషి చేసి తన భార్య సావిత్రిభా యి పూలేను మొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది బాలిక విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారా మనోహర్, లిం గం కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ పక్షోత్సవాలు

*హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త:*

మండలంలోని కరక్కాయలగూడెం లో పోషణ పక్షోత్సవాల ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ హుజూర్‌నగర్ ప్రాజెక్ట్ సిడిపిఓ వెంకటలక్ష్మి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భిణి, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారపదార్థాలు, వ్యాక్సినేషన్ గురించి వివరించారు. చిన్నారులు వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కల్పించారు. పోషకాహారప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని పాటశా లలోని




విద్యార్థులకు తెలుగుభాష పై అవగాహన కల్పించి స్కూల్ గ్రంథాలయానికి పెద్ద బాలశిక్ష పుస్తకాన్ని బహుకరిం చారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, గర్భిణీ బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలి



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతులంతా తమ హక్కుల సాధనకై ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శు క్రవారం అఖిల భారత కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఎం పార్టీ కారా ్యలయంలో ఆసంఘం జెండాను నాయకులు రేపాకుల వెంకన్న ఆవిష్కరించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ విశ్వనాథన్ కమీషన్ సిఫారసులుఅమలు చేయాలని, రైతులకు మద్దతు ధర చట్టం అమల్లోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో, జమీందారీ, జాగీర్దారీ విధానాలపై జరిగిన పోరాటంలో రైతు సంఘం ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా 2020 నవంబర్ 26న ఛలో ఢిల్లీ కార్య క్రమం నిర్వహించిన దాంట్లో రైతు సంఘం పాల్గొని ఏఐకెఎస్ చొరవతోనే 540 రైతు సంఘాలు ఉమ్మడిగా సంయుక్త కిసాన్ మోర్చాగా ఏర్పడ్డాయని కితాబు ఇచ్చారు. రైతాంగ పోరాట ఫలితమే ఇటీవల బిజెపి ప్రభుత్వం 3 వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, తురక వీరయ్య, చిన్నం వీరమల్లు, రేపాకుల వీరస్వామి, పంగ వెంకటి, దుగ్గి వేణు, ముసిని సాంబయ్య, శీలం సాంబయ్య, కిశోర్‌కుమార్, బాణోతు వెంకటేష్‌నాయక్, ఇందిరాల నర్సయ య్య, చింతకాయల సీతయ్య, ఆత్కూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు



*మోటకొండూర్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా శుక్రవారం వేద పండితులు మణికంఠ శర్మ చే అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు వంగాల చంద్రమౌళి గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూలే జయంతి

*గరిడేపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :*

మండలంలోని మోడల్ స్కూల్లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జంపాల ప్రసన్నకుమారి మాట్లాడుతూ. సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజలను చైతన్యం చేసి చదువు ద్వారానే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపి మొట్టమొదటిగా సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పించడమే కాకుండా ఆమెను మొదటి టీచర్ గా చేసిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలే దక్కిందని ఆమె అన్నారు. సమ న్యాయం కావాలంటే సామాజిక న్యాయం తోటే సాధ్యమని నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, సతీష్, శైలజ, శ్రావణ్, విష్ణు, డాక్టర్ కందుల శివకృష్ణ, శాంతి ప్రియ, దామల్ల మల్లికార్జున్, రమేష్ తో పాటు పలువురు టీచర్లు పాల్గొన్నారు

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల ఆందోళన



*మఠంపల్లి. ఏప్రిల్ 11 ప్రభాతవార్త.*

సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండల కేంద్రంలోని మస్జిద్‌ఏజామియా (మర్కస్) ఆవరణలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థనలకు తరలివచ్చిన ముస్లింలు వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలోమోలానా అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ మాట్లాడుతూ... ముస్లింల హక్కులకువ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వికృత చేష్టలకు ఒడిగట్టిందని మండిపడ్డారు. నాడు మన పూర్వీకులు తమ ఆస్తులను వక్ఫ్ కొరకు ఇచ్చినారని నేడు పాలకుల వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా మైనారిటీల ఆస్తులు ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు.

అనంతరం మట్టంపల్లి మండలం ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ వహాబ్ మాట్లాడుతూ 13వ తేదీన సవరణ బిల్లుకి వ్యతిరేకంగా హుస్సేన్ సాగర్ ట్యాంక్ బండ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోలానా అబుల్ రహమాన్ సాహెబ్, మోలానా షకీల్ సాహెబ్, హాఫిజ్ ఇమామ్ అలీ, హఫీజ్ సుభాని సాహెబ్, జానీ, జహంగీర్, రిజ్వాన్, మధార్ సాహెబ్, సుబాని , ఉమర్, హాసన్ మియ, హుస్సేన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికూలీలకు



## కొత్త జాబ్‌కార్డు లను జారీచేయాలి

*హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కొత్తగా ఉపాధిహామీ పని జాబ్‌కార్డుల ను ఇవ్వకుండా వెబ్‌సైట్ ను లాక్ చేయడం గ్రామీణ ఉపాధిహామీ చట్టం మార్గదర్శకాలకు వ్యతిరేకమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని అమరవరంలో వ్యవసాయ కూలీలతో మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీచట్టం ప్రకారం18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఉపాధి జాబ్‌కార్డు పొందే హక్కు ఉందని చెప్పారు. జాబ్ కార్డులు ఇవ్వకుండా నిరాకరించడం ఉపాధిపని కల్పిండంలో విఫలం అయినట్లేనని అన్నారు.

ప్రతిరోజు పని చేస్తేగాని ఇల్లుగడవని గ్రామీణ ప్రాంతపేదలు ను ఆహారభద్రతకు, ఆర్థిక అభివృద్ధికి దూరంగా నెట్టే చర్యలకు పాలకులు సిద్ధపడటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. జాబ్‌కార్డు జారీపై నిషేధాన్ని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎత్తివేయాలని గ్రామపంచాయతీల లో దరఖాస్తు చేయగానే ఉపాధి జాబ్‌కార్డు లబ్ధిదారునికి జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తేనె

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

## కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్తున్నా ఇంకా రేషన్ కార్డులు లేని వాళ్ళు వేలాది మంది రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నారని మరి వారందరికీ ఎందుకు సన్న బియ్యం అందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు కొందరికి అందడం కొందరికి అందకపోవడం చాలా దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హత ఉండి రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంకా పెన్షన్లు రాని వారికి కూడా అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్




చేశారు. ఇంకా రుణమాఫీ రైతు భరోసా కోసం రైతాంగం ఎదురు చూస్తున్నారని వారందరికీ ఎప్పుడు రుణమాఫీ రైతు భరోసా కింద డబ్బులు అందిస్తారో తెలియజేయాలని అన్నారు. పోచంపల్లి ప్రాంతం మూసీ జల కాలుష్యంతో అనేక రకాలైన జబ్బులు, బాధలు, కష్టాలు ఈ ప్రాంత ప్రజలు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్నారని వెంటనే జలకాలుష్యాన్ని అరికట్టడానికి ఎస్.టి.పి ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని సూచించారు. ఈ ప్రాంతంలో ప్రధాన పంట వరి, వరి ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ఇస్తానని చెప్పి సన్న రకానికి ఇస్తానని చెప్పడం విరమించుకొని దొడ్డు రకానికి కూడా బోనసివ్వాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, సామ జంగారెడ్డి, కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ధరలకు నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



*గరిడేపల్లి,ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

:కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం మండలంలోని వెలిదండ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము గ్యాస్,సిలిండర్ పై 50 రూపాయలు పెంచి పెట్రోల్ డీజిల్ పై పరోక్షంగా ఎక్సేంజ్ డ్యూటీ రెండు శాతం పెంచి రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం మోపారని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజల పై భారం పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వము అవలంబించే మోసపూరితమైన వైఖరిని వ్యతిరేకిస్తున్నామని వారు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలోమలిదశ ఉద్యమకారుల జేఏసి నాయకులు మేకల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు చెనగాని సాంబయ్య గౌడ్,మాజీ సర్పంచ్ ఆదూరి కోటయ్య,పార్టీ సీనియర్ నాయకులు మీసాల వెంకటేశ్వర్లు,చెనగాని రామయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు చనగాని వెంకన్న,మాజీ ఉపసర్పంచ్ చనగాని జగన్,బెల్లంకొండ రఘు,ములకలపల్లి నాగరాజు,గుండు చిన్నస్వామి,చెనగాని కిషోర్,చనగాని వీరప్రసాద్,దుగ్గి తిరపయ్య,గుండు స్వామి,గుండు రమేష్,గుండు వీరబాబు,వీసారపు లింగయ్య,ఆదూరి భరత్,గోపి,గుండు గోపి,చనగాని సైదులు,ఈసారపు నరసయ్య,కామల్ల నరసయ్య,గుండు గురవయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మావోలకు ఎదురు దెబ్బ

**-వరుస విజయాలను సాధిస్తున్న పోలీసు శాఖ**

**-టీజీ ములుగులో 22 మంది మావోలు లొంగుబాటు**

**-సీజీ నారాయణలో ఆయుధాలతో ఐదుగురు మావోలు లొంగుబాటు**

*ప్రభాతవార్త, ప్రతినిధి, భద్రాద్రికొత్తగూడెం*

ఇటీవల పోలీసు శాఖకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోద్భలంతో మావోయిస్టులపై సామధానదండోపాయాలను ఉపయోగించి వరుస విజయాలు ఎదురవుతున్నాయి. తాజాగా శుక్రవారం ప్రభుత్వ నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన 22 మంది మావోయిస్టు సభ్యులు తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆద్వర్యంలో ములుగు జిల్లా పోలీసులు మరియు సిఆర్పిఎఫ్ 39 బెటాలియన్ అధికారుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం నిర్వహిస్తున్నటువంటి పోరుకన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాలో లొంగిపోయినటువంటి మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పనిచేయుచున్న 22 మంది నిషేదిత సిపిఐ మావోయిస్టులు ఏసిఎమ్03, పార్టీ సభ్యుడు01 మరియు ఆర్పీసి కమిటీకి చెందిన 18 మంది, మొత్తం 22 మంది ములుగు ఎస్పీ ముందు లొంగిపోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

లొంగిపోయిన వారి వివరాలను వెల్లడించారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం యకన్నగూడెం గ్రామానికి చెందిన మడవి మాస ఏసిఎమ్ (పిపిసిఎం) హోదాలో బెటాలియన్ నందు పనిచేస్తున్నాడు. ఇతను 2010 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరి బెటాలియన్ కమాండర్ ఇడుమా ఆద్వర్యంలో పనిచేస్తూ పలు హింసాత్మక ఘటనలలో పాల్గొన్నారు. ఇతను 2013 సంవత్సరంలో పార్టీ సభ్యుడు హోదా నుండి ఏసీఎం గా ప్రమోషన్ పొందారు. ఇతను మార్చి 2017 లో బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త చెరువు అంబుష్ ఘటనలో 12 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన సంఘటనలో, అదే సంవత్సరం ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీసులపై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటనలో మరియు ఏప్రిల్ 2021 సంవత్సరంలో టేకులగుర్మా గ్రామం వద్ద పోలీసులపై చేసిన దాడిలో డిఆర్జి/సీఆర్పీఎఫ్ జవాన్లు 24 మంది మరణించిన ఘటనలలో పాల్గొన్నట్లు తెలిపారు. చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన ముచ్చకి జోగా రామ్ అలియాస్ జోగా పామెడ్ ఏరియా కమిటీలో ఏసిఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతనికి పార్టీ సభ్యుడు నుండి 2016 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా హోదా పొంది కోమటిపల్లి ఆర్పీసి కి మిలిషియా చీఫ్ గా పనిచేస్తున్నాడు. ఇతను 2017 ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీస్ల పై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన ఘటనలో మరియు పామెడ్ పిఎస్ పరిధిలోని ధర్మారం క్యాంప్ పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నాడు. ఈ ఘటన లో మావోయిస్టు పార్టీ బెటాలియన్ కి చెందిన కట్టమ్ దేవా, ముచ్చకి వీక్రమ్, మడకం దేవా అనే ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు.

చతిస్గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని, తుమ్మిరిగూడ గ్రామానికి చెందిన తాటి జోగా పువ్వార్తి ఎల్ఓఎస్ డిప్యూటీ కమాండర్ మరియు ఏసీఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతను 2016 సంవత్సరంలో పార్టీలో చేరి 2020 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా ప్రమోషన్ పొందాడు. ఇతను 2017 లో జరిగిన బుర్కపాల్ దాడిలో 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మృతి చెందిన సంఘటనలో, అదేవిదంగా 2020 లో జరిగిన మిన్పా దాడిలో 17 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో, 2021 టేకులగూడెం దాడి 22



మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో తొగ్గూడెం దాడి (2022) లో 2 డిఆర్జి జవాన్లు మృతి చెందిన సంఘటనలో, ఇతగూడెం దాడి (2022) లో 1 పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో పాల్గొన్నాడు. అలాగే పూణేం సుక్కు, ఇతను 2010లో మావోయిస్టు పార్టీలో చేరి పార్టీ సభ్యుడిగా పని చేశాడు. ఆదేవిదంగా మావోయిస్టు పార్టీ యొక్క కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ అధ్యక్షుడు అయిన కోరం పాపారావు, మరియు కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ సభ్యులైన రౌతు హనుమయ్య, హనుమ మడవి, వెట్టి వెంకన్న, మాసనోడి, మడకం దేవా, మడవి జోగా, బిరబోయిన నారాయణ, సోడి మాసు, దూడి జయరాం, మజ్జి విజయ్, షూరిటీ రవన్న, కొత్తకొండ మజ్జి హైమావతి, కల్లూరి శాంత, కల్లూరి తిరుపతమ్మ, మజ్జి నాగరత్న, మజ్జి తిరుపతమ్మ, మజ్జి సుశీల సభ్యులు లొంగిపోయారు. వీరు మావోయిస్టులకి పోలీసుల యొక్క సమాచారం, బియ్యం, కూరగాయలు మరియు ఇతర వస్తువులను చేరవేసేవారు.

ఈ సందర్భంగా ములుగు ఎస్పీ అజ్ఞాతంలో పనిచేస్తున్నటువంటి సిపిఐ మావోయిస్టు నాయకులు మరియు సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోయి తమ కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలని, లొంగిపోయిన మావోయిస్టులకు జీవన ఉపాధి మరియు పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల సదుపాయాలు అందించడానికి ములుగు పోలీస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ పిఎంజి పంచమీలాల్, ములుగు డిఎస్పి రవీందర్, వెంకటాపురం సిఐ కుమార్, పస్ర సీఐ రవీందర్, వెంకటాపురం ఎస్సై తిరుపతి, కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ మరియు సిబ్బందిలు పాల్గొన్నారు.

# భూదాన్ పోచంపల్లి నూతన వ్యవసాయ అధికారిగా ఎ,శైలజ

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



నూతన వ్యవసాయ అధికారిగా గురువారం బాధ్యతలు తీసుకోవడం జరిగింది, గతంలో వీరు హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని పరిశోధన కేంద్రంలో పనిచేస్తూ బదిలీపై రావడం జరిగింది, ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న కే,శైలజ రాజేంద్రనగర్ లోని పరిశోధన కేంద్రంలో ఏవోగా బదిలీపై వెళ్లారు.

## సీజీ నారాయణలో ఆయుధాలతో ఐదుగురు లొంగుబాటు

*ప్రభాతవార్త, ప్రతినిధి, భద్రాద్రికొత్తగూడెం*

ఛత్తీస్ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన కందుల్పర్‌లో పోలీసులు శిబిరాన్ని ప్రారంభించిన వెంటనే ఐదుగురు మావోయిస్టులు తమ ఆయుధాలతో సహా శుక్రవారం జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో జనతా ప్రభుత్వ అధ్యక్షుడితో సహా పర్‌కోట్, పెద్ద క్యాడర్ ప్రాంతాల నుండి క్రియాశీల నక్సలైట్లు ఉండగా, సమాజంలోని జనజీవన స్రవంతిలోకి తిరిగి వస్తామని ప్రమాణం చేశారు. లొంగిపోయిన నక్సలైట్లంతా కుతుల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో చాలా కాలంగా చురుగ్గా పనిచేసి హింసాత్మకంగా విసిగిపోయారని ఎస్పీ వెల్లడించారు. జిల్లాపోలీసు యంత్రాంగం, భద్రతా బలగాలు, పరిపాలనా వ్యూహం యొక్క ప్రధాన విజయంగా అభివర్ణించారు. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి ఇది ఒక పెద్ద అడుగుగా పరిగణించవచ్చని అన్నారు. లొంగిపోయిన నక్సలైట్లకు రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానంలో అవసరమైన అన్ని సౌకర్యాలు మరియు మద్దతు అందించబడుతుందని, ఈ లొంగుబాటు ప్రచారం ఇప్పుడు మావోయిస్టు భావజాలంతో ప్రజలు విసుగు చెంది, జనజీవన స్రవంతిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని సూచిస్తుందని నారాయణపూర్ ఎస్పీ పేర్కొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 11



ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి దాతలు సహకరించాలని,గ్రామస్థులు కూడా మన ఊరి పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు మండలంలోని ప్రాథమిక పాఠశాల కొండపాకగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు హెప్సీ బా. శుక్రవారం పాఠశాల అభివృద్ధి కొరకు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మాదుగుల నాగేశ్వరరావు పాఠశాల లక్ష రూపాయల విరాళం అందజేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ప్రాథమిక స్థాయిలోనే వారికి నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశ్యంతోనే తన వంతుగా లక్ష రూపాయలు విరాళాన్ని అందంఇచానని తెలిపారు. తాను చదువుకున్న పాఠశాలకు విరాళాన్ని అందించడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తుందని, విద్యార్థులంతా చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికెదిగితే మరింత సంతోషిస్తానని అన్నారు. అనంతరం పాటశాల తరపున ఆయనను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాద్గుల యాదగిరి రావు, వెంగళరావు, ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తిరుగుడు నాగేష్ యాదవ్, దాసరి శివరాజు యాదవ్, మామిడి సుధాకర్ రెడ్డి, జీడిమడ్ల చలపతి రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన మనోజ్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 11



మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన గంట శివారెడ్డి అనారోగ్య కారణంగా మృతి చెందారు. శుక్రవారం యువ నాయకులు చిరుమర్తి మనోజ్ ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చి మృతదేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో చౌడంపల్లి మాజీ సర్పంచ్ మధు, గ్రామశాఖ ఉపాధ్యక్షులు నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిపూర్ణ మార్పునకు తాత్విక పునాది మహాత్మ జ్యోతిరావు పూలే

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 11



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాలుగు రోజుల మహనీయుల జయంతి ఉత్సవాలను ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ శుక్రవారం ప్రారంభించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మహనీయుల త్యాగాలను స్మరిస్తూ వారి స్ఫూర్తిని ప్రతిబింబించేలా వివిధ కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు నల్లగొండ పట్టణంలోని గడియారం కూడలి లోని ఫూలే విగ్రహానికి నివాళ్ళు అర్పించి అనంతరం"సమ్మిళిత సమాజం" శీర్షికతో చైత్యన పరుగును మర్రిగూడ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహిచారు. ర్యాలీని ఉప కులపతి, ఆర్ డి వో అశోక్ రెడ్డి మరియూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ప్రారంభించారు. అనంతరం విశ్వావిద్యాలయంలో నిర్వహించిన ఉత్సవానికి తెలంగాణ బిసి కమిషన్ సభ్యురాలు ఆర్. బాలలక్ష్మి విశిష్ట అతిధిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మార్పునకు పూలే దంపతులు చేసిన కృషిని, సామాజిక సేవ, విద్య వ్యాప్తి, లింగ వివక్ష పై పోరు, బలమైన తాత్విక చింతనకు స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్పూర్తిని వివరించారు. సామాన్య దిగువ మధ్యతరగతి కుటుంబ నేపథ్యం, మహిళా ఉద్యమకారినిగా ఎదుర్కొన్న వివక్షలను అధిగమించేందుకు పూలే అంబేద్కర్ల స్ఫూర్తిని విద్యార్థులతో పంచుకున్నారు. నేటికీ మహిళలపై జరుగుతున్న అణిచివేతలపై, జీవన విధానం, ఆహారపు అలవాట్లు పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కేవలం విద్య మాత్రమే పరిపూర్ణమైన మార్పుకు సాధనంగా మహనీయుల జీవితాలు సాక్ష్యంగా నిలుచున్నాయన్నారు. అనంతరం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ పరిపూర్ణమైన మార్పునకు పూలే బలమైన తాత్విక పునాది అని కీర్తించారు. విద్య విశ్వ మానవులుగా మలచడం ప్రపంచాన్ని మరింత మానవీకరించి సమసమాజ స్థాపనకు అన్న సత్యాన్ని ఫూలే జీవితం ఒక సాక్ష్యంగా గుర్తించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ మరియు వ్యాసరచన, నృత్య పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి, షీ టీమ్స్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్, ఉత్సవాల చైర్మన్ ఆచార్య అంజిరెడ్డి ,కన్వీనర్ డా శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మద్దిలేటి, కళాశాలల ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, అరుణప్రియ, సుధారాణి, ఇంటర్నల్ కమిటీ చైర్ పర్సన్ ఆచార్య వసంత, ఆచార్య సరిత, ఆచార్య శ్రీలక్ష్మి, దోమల రమేష్, మిరియాల రమేష్, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 11



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన భాశెట్టి శ్రీనివాస్(వెంకన్న) చిట్యాలలో జరిగిన యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడి అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల పలువురు గ్రామస్తులు నాయకులు సంతాపం తెలిపారు. శుక్రవారం మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో జెనిగె భిక్షం, దోసపాటి విష్ణుమూర్తి, ఇదుకుళ్ళ భిక్షమయ్య, పసునూరి దయాకర్, రమేష్ తదితరులు ఉన్నారు.

బాశెట్టి హరిబాబు తండ్రి భాశెట్టి శ్రీనివాస్ (కొండాపురం)అకాల మరణం చెందడం పట్ల పలువురు నాయకులు వారి సంతాపం తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ శ్రీనివాస్ మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, దోసపాటి ప్రసాద్, చల్లా వాసుదేవ్, తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# పారద్శకంగా ధాన్యం కొనుగోళ్ళు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 11



రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మార్గదర్శకాల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని, ఎక్కడ కూడా ఎటువంటి లోటు పాట్లు కానీ, అవకతవకలు గానీ జరగకుండా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని నెమ్మాని మరియు తొండలవాయి పిపిసిసెంటర్లను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రైతులు ధాన్యాన్ని ఉన్నది ఉన్నట్టు కొనుగోలు చేయాలని ఆయనను కోరగా ఆయన వారితో మాట్లాడుతూ ధాన్యంను ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను అనుసరించి కొనుగోలు చేస్తామని దీనికి అందరూ రైతులు సహకరించాలని కోరినారు. అదే విధంగా ఎక్కడా కూడా పారదర్శకత లోపించకూడదని అధికారులకు సూచించారు. అనంతరం తొండలవాయిలో గల రైస్ మిల్లును సందర్శించి అక్కడి మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తీసుకొని లారీలను వెంటనే పంపించాలని ఆదేశించారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 11

పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ సిలిండర్ తో కార్మికులు, మహిళలు రోడ్డుపైన రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు చింతపల్లి బయన్న మాట్లాడుతూ ఇప్పటికే కార్మికులు చాలీచాలని జీతాలతో జీవనం కొనసాగిస్తుంటే తమ వేతనాలు రాక నానా ఇబ్బందులు పడుతున్నారు పూట గడవని పరిస్థితిలో ఇప్పుడు గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు పెంచడం చాలా దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద అమలుచేసి 500 రూపాయల కే గ్యాస్ సిలిండర్ ఎక్కడ కూడా అమలు కావట్లేదని అన్నారు. ఈ ధర పెరగడం వల్ల మహిళలు కట్టెల పొయ్యిల మీద వంట చేసుకొని తమ పనులకు వెళ్లాలంటే సమయం సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్రం పైన ఒత్తిడి తెచ్చి ఇంధనం ధరలు నిత్యవసర ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకుపెద్దులు, మంద ఎల్లయ్య ఆమనగంటి ఐలయ్య, మహమ్మద్ ,లింగాల నర్సమ్మ, మంద మల్లమ్మ, లింగాల యశోద, మేడి శ్రీను, చేపూరి యాదయ్య, కొత్తూరు శంకరమ్మ, కొండ వెంకన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు



# సుశిక్షితులైన ఎన్సిసి క్యాడెట్లు దేశ రక్షణలో భాగస్వాములు కావాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 11

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాంలో నూతనంగా ప్రారంభించిన ఎన్సిసి కార్యకలాపాలను గ్రూప్ కమాండర్ కర్నూల్ స్వాతి కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో సుశిక్షితులై దేశ రక్షణలో క్యాడెట్లు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్నల్ వెంకటేశ్వర్లు, కల్నల్ లక్షారెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, ఎన్సిసి ఆఫీసర్ డా మచ్చేందర్ తదితర అధికారులు క్యాడెట్లు పాల్గొన్నారు.



# గొప్ప మహోనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 11*

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దులు మాట్లాడుతూ ఆధిపత్య కులాలయిన బ్రాహ్మణులను దూరంగా ఉంచేందుకు అత్యంత తీవ్రమైన ఆంక్షలను శతాబ్దాల పాటు కొనసాగించారు. కులం పేరిట, ధర్మం పేరిట అత్యం దోచుకునేందుకు, వారి అణచివేతలను కోపీడిత కులాల ప్రజల్ని చైతన్య వంతుల్ని చేయడానికి జీవితాన్ని అంకితం చేశాడు. దళిత, బహుజన స్త్రీల చదువు కోసం, 1848 లో, తన సహచరి సావిత్రి బాయ్ పూలే, మరియు తన స్నేహితుని చెల్లెలు ఫాతిమా షేక్ సహకారంతో, భారత్ దేశంలో మొట్టమొదటి పాఠశాలను స్థాపించాడు. బాల్య వివాహాలు రద్దు కోసం, వితంతు స్త్రీల పునర్ వివాహం కోసం కృషి చేశాడు. వారిని అన్ని విధాల ఆదుకోవడానికి, వారు మెరుగైన జీవితాన్నికి వితంతు శరణాలయాన్ని స్థాపించాడు.జ్యోతి రావ్ పూలే ఒక వైపు సామాజిక అణచివేతలపై పోరాటాన్ని కొనసాగిస్తూనే, గ్రామాల్లో ఆధిపత్య కుల వడ్డీవ్యాపారులు, పీడిత కుల ప్రజలపై కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేశాడు.ఆధునిక విద్యతో ప్రజల హక్కుల పట్ల అవగాహన పెంచుకున్నాడు. బుద్దుడి బోధనలు, థామస్ పెయిన్ రచనలతో ప్రభావితుడయి, స్వేచ్చా, సమానత్వం, సంక్షేమం, అందరు ఆనందంగా బ్రతుకాలన్న లక్ష్యాల్ని తన జీవితంలో భాగం చేసుకున్నాడు.ప్రజలందరి సంక్షేమం,ఆనందం,ఐక్యత,సమానత్వం కాంక్షిస్తూ, స్త్రీల,అణచబడిన కులాల ప్రజల హక్కుల కోసం చేసే పోరాటాన్ని ముందుకు తీసుకొని పోయే



లక్ష్యంతో 1874 లో సత్య శోదక్ సమాజాన్ని స్థాపించాడు. పెట్టుబడిదారి వ్యవస్థలో ఆర్థికదోపిడి, సమాజంలో కొనసాగుతున్న వివక్షత, అణచివేతలకు వ్యతిరేకంగా చేయాల్సిన సమాంతర పోరాటాల గురించి, సామాజిక విప్లవకారుల నుండి, కమ్యూనిస్ట్, విప్లవకారులు, సామాజిక ఉద్యమకారులు నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ముఖ్యంగా కమ్యూనిస్టు, విప్లవకారులు, వ్యవస్థ మరియు సమాజం పరస్పరం సంబంధంలో ఉండి, బలంగా ప్రభావితం చేసుకుంటున్నప్పటికి, అవి రెండు స్వంత అస్థిత్వాలను కలిగి ఉన్నయన్న వాస్తవాన్ని గుర్తించాలి అన్నారు. కుల వివక్షతను అంటరానితనాన్ని రూపుమాపడానికి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి, గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొప్పు శ్రవణ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ఆమనగంటి గోపీనాథ్,నాయకులు అర్థం శ్రీను, మహమూద్ అలీ, వెంకన్న లింగస్వామి తిరుమల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

*కట్టంగూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కట్టంగూర్ ఎంపీడీఓ పెరుమాళ్ళ జ్ఞానప్రకాశ్ రావు తెలిపారు. మండల కేంద్రంలోని నల్లగొండ బస్ స్టాప్ వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు ప్రజలు, వ్యాపారస్తులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. ఎండాకాలం పూర్తి అయ్యేంతవరకు చలివేంద్రాన్ని కొనసాగించాలని గ్రామపంచా యతీ సిబ్బందికి ఈ సందర్భంగా సూచించారు. వేసవి దృష్టిలో ఉంచుకొని దాతలు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. చలివేంద్రాలను ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది చిత్తలూరు జానకి రాములు, కాపుగంటి శ్రీను, కానుగు వెంకన్న, యర్కల సత్తయ్య, ఎలగందుల బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

*కట్టంగూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*




మండల పరిషత్తు కార్యాలయం కట్టంగూర్ నందు శ్రీ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించారు. కట్టంగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.జ్ఞాన ప్రకాష్ రావు జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల సమర్పించి సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెన జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల ఇన్చార్జ్ ఎంపీ ఓ చింతమల్ల చలపతి, సీనియర్ అసిస్టెంట్ ఏం. సులోచన, జూనియర్ అసిస్టెంట్ శివశంకర్, కంప్యూటర్ అపరేటర్లు రాఘవేంద్ర, వెంకన్న, గోవింద్ , లక్ష్మన్, శేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

*డిండి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

డిండి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బాపూలే జ్యోతిరావు గోవిందరావు పూలే గా పిలుస్తారని, ఆయన సామాజిక న్యాయం పట్ల, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితభావంతో పని చేశాడని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజ్య నాయక్, ఆర్ ఐ నరసింహ, జూనియర్ అసిస్టెంట్స్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్షకుంకుమ పూజ

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్11,ప్రభాతవార్త:*



మండలంలోని బూరుగడ్డ-మాచవరంలోని కనకదుర్గ దేవాల యంలో శుక్రవారం సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలు జరిగాయి. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకములు జరిపారు.ఈ పూజల్లో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని లలితాసహస్రనామాలతో లక్ష కుంకుమపూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమములో చీకూరి లక్ష్మయ్య,వెంకటమ్మ,అర్చకులు రవిశర్మ, చైర్మన్ బత్తిని వెంకన్న, ఆలయకమిటీ సభ్యులు,గువ్వల నాగేందర్రావు,గుండు అంజయ్య, కాల్వ వీరేశ్వరరావు ,గువ్వల ఆంజనేయులు, బురుగడ్డ-మాచవరం గ్రామభక్తులు పాల్గొన్నారు .

## తక్షణమే వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

*డిండి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్లపై రూ.50 లను అదనంగా పెంచడం వల్ల సామాన్య,మధ్య తరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట గ్యాస్ సిలిండర్ల ధర పెంపుదలకు నిరసనగా శుక్రవారం డిండి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ చర్య ఖిమూలిగే నక్కపై తాటి పండు పడినఖి చందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడానికి రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తుంటే కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతుందని వారు విమర్శించారు. కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు బడా పారిశ్రామికవేత్తల కు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రజల మీద మాత్రం ఆర్థికభారం మోపుతుందని, ఎల్పిజి సిలిండర్లపై సాధారణ వినియోగదారులకు ఇచ్చే రూ.250 లు సబ్సిడీని వెంటనే పునరుద్ధరించాలన్నారు. శుద్ధమైన వంట గ్యాస్ కావాలని కోరుకోవడం విలాసవంతమైన జీవితమేమీ కాదని,అది ప్రజల మోలిక అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యులు కేశవులు, నూనె వెంకటేశ్వర్లు, గోరటి వెంకటయ్య, ఎలిమినేటి హుస్సేన్,నాయకులు శాఖ కార్యదర్శులు వంకేశ్వరం చక్రి, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, లక్ష్మ రెడ్డి, వెంకటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 11*



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం మడంల తహశిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఆర్ఐ తరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి సమాజ శ్రేయస్సు కు ఆయన చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో నాయబ్ తహశిల్దార్, సీనియర్ అసిస్టెంట్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పూలే ఆశయసాధనకు పాటుపడాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 11*

అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే అందరికీ ఆదర్శనీయుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు మండల ప్రజా పరిషత్ అధికారి కె.ఉమేష్.శుక్రవారం పూలే జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో స్థానికులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు సిరి ధాన్యాలతో లభిస్తాయి

*నార్కట్‌పల్లి ప్రబాతవార్త ఎప్రిల్ 11*



తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను నిత్యజీవితంలో వాటిని ఉపయోగించుకోవాలని వాటిని ఉపయోగించడం వల్ల ఒబిసిటీ, రక్తహీనత లాంటి సమస్యలు రాకుండా ఉంటాయని అంగన్‌వాడి సూపర్‌వైజర్ సరిత అన్నారు.పోషణ పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం నార్కెట్పల్లి - 3 అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలకు,బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు సిరి ధాన్యాలైనటువంటి రాగులు, కొర్రలు, అండు కొర్రలు, ఊదలు, సామలు, అరికలు వంటి చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యత అదేవిధంగా వాటినుండి అందే కాల్షియం రాగులలో అధికంగా ఉండును కావున ప్రతిరోజు కూడా రాగి జావా ఏ విధంగా తీసుకోవాలి వీటిని బెల్లంతో తీసుకోవడం వల్ల ఐరన్ తో పాటు కాల్షియం కూడా లభింస్తుందని వారికి ప్రత్యేకంగా ఏ విధంగా చేసుకోవాలో కూడా అంగన్వాడి సెంటర్లో చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ నీలిమ, చంద్రకళ, గర్భిణీలు, బాలింతలు, ప్రిస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

*కట్టంగూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త*

కట్టంగూర్ మండలం మునుకుంట్ల గ్రామానికి చెందిన గడుసు రామకృష్ణరెడ్డి, చిలుముల మారయ్యలు అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వారి మృతదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వీరేశం అంటా కట్టంగూరు మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వేసవి భత్యం ఇవ్వాలి

### తెవ్యకాసం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వేసవి భత్యం వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన ఆసంఘం నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కూలీలకు వేసవి భత్యంను కేంద్ర ప్రభుత్వం గత మూడేళ్లుగా నిలిపి వేసిందని, తీవ్రమైన ఎండను



సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న కూలీలకు వేసవి భత్యం ఇవ్వకుండా కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి గతేడాది కన్నా ఈఏడాది కేంద్ర బడ్జెట్లో నిధుల కోత విధించడం దారుణమన్నారు. బడ్జెట్లో సరైన నిధులు కేటాయించకుండా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం పేద కూలీల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆరోపించారు. కొన్నేళ్లుగా కూలీలకు పనిముట్లను కూడా ఇవ్వడం లేదని, మౌలిక సదుపాయాలు, టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మంచినీళ్ల కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు వేసవి భత్యం వెంటనే ఇవ్వాలని, పని ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించాలని లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఉపాధి హామీ కూలీల గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలిగా ఆనగంటి అలివేలు, ఉపాధ్యక్షురాలిగా మోరి ఇందిర, ఏర్పుల మల్లేశ్వరి, కార్యదర్శిగా బడే లావణ్య, సహాయ కార్యదర్శిగా ఏర్పుల సైదమ్మతో పాటు 11 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి, మండల నాయకులు ఏర్పుల దామోదర్, గుండెబోయిన శిల్ప, పొట్లపల్లి శ్రావ్య, తెల్సూరి మంజుల, దూదిగామ తిరుపతమ్మ, దేశగోని స్వాతి పాల్గొన్నారు.

## పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం ఉంటుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎన్. సునీత అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల, తాళ్లవెల్లంల గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం పోషణ అభియాన్(పోషణ పక్షోత్సవాలు) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలు, బాలింతలకు మొదటి వెయ్యి రోజుల సంరక్షణ,



పౌష్టికాహారం ప్రాధాన్యత, ఆరోగ్య రక్షణ, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్. ఉపేందర్, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, అంజమ్మ, లలిత, ధనమ్మ, ఏఎన్ఎం శైలజ, పద్మ, స్వరాజ్యం, ఆశాకార్యకర్తలు రేణుక, పద్మ, నర్మద, ఆయాలు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

**కట్టంగూర్, ఏప్రిల్ 11, ప్రభాతవా** మండల పరిషత్తు కార్యాలయం కట్టంగూర్ నందు శ్రీ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించారు. కట్టంగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.జ్ఞాన ప్రకాష్ రావు జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల సమర్పించి సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల ఇన్చార్జ్ ఎంపీ ఓ చింతమల్ల చలపతి, సీనియర్ అసిస్టెంట్ ఏం. సులోచన, జూనియర్ అసిస్టెంట్ శివశంకర్, కంప్యూటర్ ఆపరేటర్లు రాఘవేంద్ర, వెంకన్న, గోవింద్ , లక్ష్మణ్, శేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యం

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే



జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. అంటరానితనం, కులవివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ 1వశాఖ కార్యదర్శి అరూరి దుర్గయ్య, సహాయ కార్యదర్శి ఆడెపు రమేష్, 3వ శాఖ కార్యదర్శి సుర్కంటి మోహన్ రెడ్డి నాయకులు ఆరూరి శంభయ్య, దేశబోయిన లింగస్వామి, దేశబోయిన నర్సింహ, ఏరుకొండ బసవయ్య, గోలి సాయికిరణ్, గోలి నరసింహ, చిర్రగోని లింగయ్య, సుర్కంటి రాంరెడ్డి, నర్సిరెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని వేడుకలను చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసంద



ర్భంగా ఆపాఠశాల ప్రిన్సిపల్ దోర్నాల శివ విద్యార్థులతో కలిసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. పూలే చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మర్రి రామలింగం, జ్యోతి, శ్రేయ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

**కట్టంగూర్, ఏప్రిల్ 11, ప్రభాతవా** కట్టంగూర్ మండలం మునుకుంట్ల గ్రామానికి చెందిన గడుసు రామకృష్ణరెడ్డి, చిలుముల మారయ్యలు అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వారి మృతదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వీరేశం అంటా కట్టంగూరు మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**కట్టంగూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కట్టంగూర్ ఎంపీడీఓ పెరుమాళ్ళ జ్ఞానప్రకాశ్ రావు తెలిపారు. మండల కేంద్రంలోని నల్లగొండ బస్ స్టాప్ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన శుక్రవారం





ప్రారంభించి మాట్లాడారు. మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు ప్రజలు, వ్యాపారస్తులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. ఎండాకాలం పూర్తి అయ్యేంతవరకు చలివేంద్రాన్ని కొనసాగించాలని గ్రామప ంచాయతీ సిబ్బందికి ఈ సందర్భంగా సూచించారు. వేసవి దృష్టిలో ఉంచుకొని దాతలు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. చలివేంద్రాలను ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది చిత్తలూరు జానకి రాములు, కాపుగంటి శ్రీను, కానుగు వెంకన్న, యర్కల సత్తయ్య, ఎలగందుల బాలచందర్ పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

**డిండి, ఏప్రిల్ 11, ప్రభాతవా**



డిండి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బాపూలే జ్యోతిరావు గోవిందరావు పూలే గా పిలుస్తారని, ఆయన సామాజిక న్యాయం పట్ల, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితభావంతో పని చేశాడని ఈ సందర్భంగా ఆయన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజ్యా నాయక్, ఆర్ ఐ నరసింహ, జూనియర్ అసిస్టెంట్స్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు

**డిండి, ఏప్రిల్ 11, ప్రభాతవా**



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఎంపీడీవో ఎస్పీ వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మహాత్మా పూలే సేవలను పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శివానందం, కంప్యూటర్ ఆపరేటర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

### సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

**డిండి, ఏప్రిల్ 11, ప్రభాతవా** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్లపై రూ.50 లను అదనంగా పెంచడం వల్ల సామాన్య,మధ్య తరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట గ్యాస్ సిలిండర్ల ధర పెంపుదలకు నిరసనగా శుక్రవారం డిండి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ చర్య ఖిమూలిగే నక్కపై తాటి పండు పడినట్లు చందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడానికి రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తుంటే కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యులు కేశవులు, నూనె వెంకటేశ్వర్లు, గోరటి వెంకటయ్య, ఎలిమినేటి హుస్సేన్,నాయకులు శాఖ కార్యదర్శులు వంకేశ్వరం చక్రి, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, లక్ష్మ రెడ్డి, వెంకటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.